

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 318 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 20, అక్టోబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# మానవ స్వార్థం.. ముదిరిపోతుంది !



● మానవ "స్వార్థం" ముదిరిపోతుంది ● పండుగల "వేళ"తాగుడు గోల ● భక్తిశ్రద్ధలను పక్కన పెడుతున్నారు ● తాగుడుకు మాత్రమే ప్రాధాన్యతనిస్తున్నారు ● పండుగలు అంటే పూర్తిగా విరక్తి కలిగేలా చేస్తున్నారు ● దేవుని పేరిట దయ్యాల కన్నా అధ్వానంగా ప్రవర్తిస్తున్నారు ● పద్ధతి లేని పాటలతో పట్టపగలే పొట్టు పొట్టు డాన్సులు చేస్తున్నారు ● పండుగ సాంప్రదాయాలను పూర్తిగా నాశనం చేస్తున్నారు ● ఏ పండుగనైనా విశ్వాసంతో జరుపుకునే రోజులు పోయాయి ● దైవ విశ్వాసానికి బదులుగా కొత్త రకమైన ఆచారాలను పాటిస్తున్నారు ● తాగుడు "తాగి" ఊగుడు ఇదెక్కడ పండుగ వాతావరణంలో తెలియట్లేదు ● ధర్మ ప్రవర్తనను పూర్తిగా దారితప్పిస్తున్నారు ● మహిళలను అగౌరవపరిచే వెధవలు చెత్తకుప్పలో పేడతో సమానం ● డాక్టర్ బరిగెల శివ

పండుగల పవిత్రతను కాపాడుతూ భక్తిశ్రద్ధలతో సంప్రదాయాలను పాటించాలని డాక్టర్ బరిగెల శివ సూచించారు. దైవభక్తి పేరుతో మద్యం సేవిస్తూ అసభ్య ప్రవర్తనకు పాల్పడటం ఆందోళనకరమన్నారు. యువత మద్యానికి, మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. డీజే శబ్దాలు, అసభ్య పాటలు, వికృత నృత్యాలతో పండుగల అసలు ఉద్దేశాన్ని దెబ్బతీయవద్దన్నారు. ముఖ్యంగా పూజలు నిర్వహించే మహిళలను అగౌరవపరచడం, సామాజిక మాధ్యమాల్లో అసభ్య వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ప్రతి మహిళను తమ కుటుంబ సభ్యురాలిగా భావించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం యువతను తప్పుడు మార్గాల్లో నడిపించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. పండుగల పవిత్రతను, సామాజిక విలువలను కాపాడుతూ మానవత్వం, సంస్కారం, ఐక్యతకు ప్రాధాన్యమివ్వాలని కోరారు.

- హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

వివరాలు 2లో






## విజయదశమి వెనుక బహుజనుల ప్రత్యామ్నాయ చరిత్ర!

మహిషాసురుడి కథపై భిన్నమైన చారిత్రక, సాంస్కృతిక దృక్కోణాలు

పురాణాల్లో అసురుడు.. కొన్ని ఆదివాసీ సంప్రదాయాల్లో పూర్వీకుడు

బహుజనుల చరిత్రకు గుర్తింపు కల్పించాల్సిన అవసరం

పండుగల వెనుక కథనాలపై చర్చతో విస్తృతమైన చారిత్రక అవగాహన

సమానత్వం, సామాజిక న్యాయమే నిజమైన విజయానికి పునాది

పురాణాలు,ఆదివాసీ సంప్రదాయాలు, సామాజిక న్యాయంపై ప్రత్యేక కథనం : డాక్టర్, బరిగెల శివ

3



## "ఎదురుదాడికి" దిగిన ఎమ్మార్వో

జిల్లా కలెక్టర్ ను భదునాం చేస్తున్నాడు.

రైతు పైకి సామాన్యులను ఉసిగొలుపుతున్నాడు.

హైకోర్టు ఆర్డర్ అంటే ఎమ్మార్వో కు ఏమాత్రం గౌరవంలేదు.

రైతు కంటెంప్ట్ కేసు వేసే వరకు వేధించాడు.

రైతుకు చెందిన ప్రైవేట్ భూమిలో దాదాగిరీ చేస్తున్న ఎమ్మార్వో.

రైతును వేధిస్తూ ఆనంద పడుతున్నాడు.

రైతును వేధించడమే లక్ష్యంగాపెట్టుకున్న ఎమ్మార్వో కిరణ్ కుమార్

3




## తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్.. పొదుపు బాటలో ప్రభుత్వం!

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల వాడకంపై ఆంక్షలు విధింపు

పరిశ్రమలకు విద్యుత్ కోతలు ఉండవని స్పష్టం చేసిన సర్కార్

తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, కార్యాచరణ

హైదరాబాద్‌లో అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక డ్రైవ్

4

పాఠకులకు.. ప్రకటనకర్తలకు.. ఏజెంట్లకు.. విజయదశమి శుభాకాంక్షలు.. పండుగ సందర్భంగా మంగళవారం మా కార్యాలయానికి సెలవు.. బుధవారం పేపర్ రాదు.. పునర్దర్శనం గురువారం..




## వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం వాయిదా





### అక్టోబర్ 20న కాకుండా త్వరలోనే ప్రయోగాత్మక ప్రారంభం

**వరంగల్, 19 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రయోగాత్మక ప్రారంభం (ట్రయల్ రన్) వాయిదా పడింది. ఈ నెల 20న ప్రారంభించాల్సి ఉండగా, అన్ని శాఖలు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నందున వాయిదా వేయాలని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రి ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసిన అనంతరం అతి త్వరలోనే ప్రయోగాత్మక ప్రారంభం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# చెడుపై మంచి విజయం.. ధర్మానికి ప్రతీక విజయదశమి

**కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో పండుగ జరుపుకోవాలి**
**ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**హనుమకొండ, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రజల్లో నూతన ఆశలు, సానుకూల ఆలోచనలు, విజయస్ఫూర్తిని నింపుతుందని తెలిపారు.దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దసరా పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ విజయాలు సాధించాలని సూచించారు.చెడు ఎంత బలంగా కనిపించినా చివరికి మంచితనమే విజయం సాధిస్తుందనే సందేశాన్ని విజయదశమి అందిస్తుందని ఎంపీ పేర్కొన్నారు. పాలపిట్ట దర్శనం శుభసూచకంగా భావించే ఈ పర్వదినం ప్రతి కుటుంబంలో సంతోషం, శ్రేయస్సు నింపాలని ఆకాంక్షించారు.కులమతాలకు అతీతంగా సోదరభావం, పరస్పర గౌరవం, ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో విజయదశమి వెలుగులు నింపాలని, వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని కోరుకున్నారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజల సంక్షేమం, అభ్యున్నతి నిరంతరం కొనసాగాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని మరోసారి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# 60వ డివిజన్ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**డివిజన్ అధ్యక్షుడు బుస నవీన్ కుమార్**

**వరంగల్, 19 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని 60వ డివిజన్ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు డివిజన్ అధ్యక్షుడు బుస నవీన్ కుమార్ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ ఐకమత్యంతో పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. 60వ డివిజన్ ప్రజలకు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు మరోసారి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేడెక్కిన రాజకీయం..

## విజయసాయిరెడ్డి, కేశినేని చిన్నిల మధ్య మాటల యుద్ధం

**విజయవాడ, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**

విజయవాడ మేయర్ సీటు కేరాఫ్‌గా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, టీడీపీ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య మాటల యుద్ధం సాగింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగడం వెనుక టీడీపీ కుట్ర ఉందని విజయసాయిరెడ్డి ఆరోపించారు. ఈ ఆరోపణలపై టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తమ ఉనికిని చాటుకునేందుకే ం2గా ఉన్న సాయిరెడ్డి తప్పుడు ప్రచారాం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. విజయసాయి రెడ్డి కావాలనే టీడీపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీంతో విజయవాడ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనుసన్నల్లోనే ఏబీవీ వెంకటేశ్వరరావు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారని విజయసాయిరెడ్డి ఆరోపణలు చేశారు. కాపు సామాజిక వర్గానికి చెందిన వంగవీటి రాధాను జనసేన పార్టీలోకి పంపించి.. కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఏబీవీని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలపడం చంద్రబాబు మార్కు దుర్మార్గపు రాజకీయానికి నిదర్శనమని విజయసాయి రెడ్డి అన్నారు. ఏబీవీకి వామపక్షాలు మద్దతు తెలుపుతుండటంపై ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వైసీపీలు అన్ని ఒక్కటేనని, కలసి రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. 'జగన్ నెవర్ అగైన్' అని శపథం చేసిన ఏబీవీ ఉద్దేశపూర్వకంగానే రెడ్డి పారిశ్రామికవేత్తలను టార్గెట్ చేశారని, ఇటువంటి పాలిటిక్స్‌ని ప్రజలు హర్షించరని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.అయితే విజయసాయిరెడ్డి కామెంట్స్‌పై కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తమ ఉనికిని చాటుకునేందుకే ం2గా ఉన్న సాయిరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏబీ వెంకటేశ్వరరావు ఒక రిటైర్డ్ అధికారి అని, ఆయన వ్యక్తిగత హోదాలో పోటీ చేస్తున్నారని కేశినేని చిన్ని అన్నారు. దీనికి టీడీపీకి ముడిపెట్టడం వైసీపీ కుట్ర అని పేర్కొన్నారు. విజయసాయిరెడ్డి ఇప్పుడు ఔఆం కూటమిలో చిచ్చు పెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. విజయసాయిరెడ్డి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా... ఎంత బురద జల్లినా కూటమి ఐక్యతను దెబ్బతీయలేరని, వంగవీటి రాధాను అత్యధిక మెజారిటీతో మేయర్‌గా గెలిపించుకుని కూటమి పార్టీలు సత్తా చాటుతాయని కేశినేని చిన్ని సవాల్ విసిరారు. అదేవిధంగా అన్నిచోట్ల కూటమి విజయంతో విజయసాయిరెడ్డి లాంటి నోళ్లు మూయిస్తామని ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు.

# మానవ "స్వార్థం" ముదిరిపోతుంది

**పండుగల "వేళ" తాగుడు గోల.**
**భక్తిశ్రద్ధలను పక్కన పెడుతున్నారు.**
**తాగుడుకు మాత్రమే ప్రాధాన్యతనిస్తున్నారు.**
**పండుగలు అంటే పూర్తిగా విరక్తి కలిగేలా చేస్తున్నారు.**
**దేవుని పేరిట దయ్యాల కన్నా అధ్వానంగా ప్రవర్తిస్తున్నారు.**
**పద్ధతి లేని పాటలతో పట్టపగలే పొట్టు పొట్టు డాన్సులు చేస్తున్నారు.**
**పండుగ సాంప్రదాయాలను పూర్తిగా నాశనం చేస్తున్నారు.**
**ఏ పండుగనైనా విశ్వాసంతో జరుపుకునే రోజులు పోయాయి.**
**దైవ విశ్వాసానికి బదులుగా కొత్త రకమైన ఆచారాలను పాటిస్తున్నారు.**
**తాగుడు "తాగి" ఊగుడు ఇదెక్కడ పండుగ వాతావరణంలో తెలియట్లేదు.**
**ధర్మ ప్రవర్తనను పూర్తిగా దారితప్పిస్తున్నారు.**
**మహిళలను అగౌరవపరిచే వెధవలు చెత్తకుప్పలో పేడతో సమానం : డాక్టర్ బరిగెల శివ**



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

కల్తీ మందు కోసం ఉవ్విళ్లాడుతున్న యువతను చూసి సమాజం సిగ్గుతో తలదించుకుంటుందని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా సాంప్రదాయమైన పండుగలకు కొత్త రకమైన పద్ధతుల్ని జతపరుస్తున్నారని పేర్కొన్నారు.సాంప్రదాయమైన పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాల్సిన ప్రజలు హంగు ఆర్భాటాలతో భయంకరమైన డిజె శబ్దాలతో ఆకృత్యాలతో కూడిన పాటలకు దేవుళ్ళ ముందు డాన్సులు చేయడం దైవభక్తి లాగా మారుస్తూ సమాజాన్ని దైవభక్తిని దైవ విశ్వాసాన్ని పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు.ఎక్కడ చూసినా లిక్కర్ ఏరులై పారుతూ యువతను పాడు చేస్తున్నప్పటికిని పండగలు అనగానే "కేసులకు" కేసుల మందు బాటిల్లు తెచ్చుకొని దేవుళ్ళ ముందే దర్జాగా తాగుతూ డాన్సులు వేయడం తూలనాడడం ఎగరడం ఆకృత్యాలకు పాల్పడడం తాగిన మైకంలో నేరాలు, ఘోరాలు చేయడం యువత దైవభక్తి లాగా అనుసరిస్తూ తప్పుడు మార్గాలనెంచుకొని సమాజ పవిత్రతను నామరూపం లేకుండా చేస్తున్నారని హెచ్చరించారు.ఎలాంటి సందర్భంలోనైనా తాగుడుకు ఇస్తున్న ప్రాధాన్యత దైవ భక్తికి ఇవ్వకపోవడం వికారంగా ఉందన్నారు.భక్తిశ్రద్ధలను కనపరచాల్సిన యువత వికృత చేష్టలను ప్రదర్శిస్తూ దైవభక్తిని అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి పండుగకు కొన్ని ప్రత్యేకమైన సంస్కారవంతమైన సాంప్రదాయాలు ఉంటాయని వాటిని పాటించడంలో 80 శాతం యువత దారి తప్పిపోతున్నారని మండిపడ్డారు.గుంపులు గుంపులుగా జమకూడి మందు బాటిల్లు తప్పించుకొని తాగుడుకు ప్రాధాన్యతనిస్తూ దైవభక్తిని పూర్తిగా మర్చిపోతున్నారని దేశంలో ఎన్నడూ లేని విధంగా తాగుడుకు బానిసవుతున్న యువత కేవలం తాగుడుకు మాత్రమే మొదటి ప్రాధాన్యతనిస్తూ వాటితో సరిపెట్టుకోకుండా డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాలను ఉపయోగిస్తూ రాక్షసులకన్నా అధ్వానంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.పండుగ సందర్భాల్లో కార్యనిర్వాహన కమిటీ సభ్యులు పండుగలను అత్యంత విశ్వాసంగా అత్యంత దైవభక్తితో నిర్వహించాలని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ వాటికి పూర్తి విరుద్ధంగా యువత పండుగ వాతావరణాలను తాగుడు వాతావరణాలుగా మారుస్తూ దైవభక్తికి బదులు తాగుడు భక్తిని బలపరుస్తున్నారని మండిపడ్డారు.పైగా సంవత్సరానికి ఒకసారి వచ్చే పండుగకు ఆమాత్రం ఆనందంగా గడపకపోతే విలువ ఎక్కడుంటుందనే భ్రమల్లో యువత జీవితాలను దుర్భలంగా మార్చుకుంటూ వాళ్ళు ఎంచుకున్న మార్గాల్లోనే సమాజం కూడా నడవాలనే పద్ధతిలో పూర్తిస్థాయి ఆకృత్యాలను ప్రదర్శిస్తున్నారని హెచ్చరించారు.

### మద్యానికి బానిసవ్వడమే మహా మోసం..

దేశంలో వివిధ ఆర్గనైజేషన్ల పేరు మీద డబ్బులు వసూళ్లకు పాల్పడుతూ వచ్చినటువంటి డబ్బులతో ఏం చక్క మద్యం బాటిల్లని తప్పించుకొని మద్యం మత్తులో మునుగుతూ ఒక రకంగా ప్రస్తావించాల్సి వస్తే మధ్యానికి బానిస అవుతున్నారు అంటూ మండిపడ్డారు.మద్యం సేవించకపోతే జీవితాలు పాడైపోతాయేమోననే భ్రమలో, పోబియాలో,యువత జీవిస్తుండడం చెడ్డ మార్గాలను బలపరుస్తూ సమాజంపై దాడులు చేస్తున్నారన్నారు.కొంతమంది దుర్మార్గులు సమాజాన్ని నాశనం చేయడం కోసమే యువతను సమాజ నాశనంలో భాగస్తులను చేస్తూ యువతను వాడుకుంటూ సమాజాన్ని భ్రష్టు పట్టించే బాధ్యతను తీసుకొని వాళ్ల పబ్బం గడుపుకుంటున్నారని హెచ్చరించారు.సమాజం ఎంతలా నాశనమైతే స్వార్థం ముదిరిన వ్యక్తులకు అంతలా లాభం పొందగలరని భావించుకుంటూ వాళ్ళ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించిన సమాజాన్ని గౌరవించకుండా వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాక ఆస్తులు సంపాదించుకున్నాక అంతస్తులను కాపాడుకోవడం కోసం యువతను దగ్గర పెట్టుకొని సమాజం వైపు సమాజంలోని వ్యవస్థల వైపు భయంకరమైన ఆక్రోషంతో నెట్టివేస్తూ చెడ్డ సాంస్కృతిని పెంచి పోషిస్తూ దానిని దైవభక్తి లాగా ప్రచారం చేయమని, ప్రకటించమని యువతపై ఒత్తిళ్లు తేవడమే కాకుండా మహిళల పట్ల హినాతి హీనంగా ప్రవర్తించే బుద్ధులను నేర్పిస్తూ వాళ్లకు కలిగినటువంటి దుర్మార్గపు ఆలోచనలను యువత రూపంలో సమాజాన్ని ప్రభావితం చేసే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.కల్తీ మద్యాన్ని కమ్మని వాసన లాగా భావిస్తున్న యువత తాగుడుకు బానిసలై చివరకు దేవుళ్లను కూడా లెక్కచేయకుండా చిల్లర సంస్కృతులతో దైవభక్తిని???? చాటుకుంటున్నారని అది ఎంతటి అవహేళనో,అది ఎంతటి అవమానకరమైనదో ఆలోచన చేయలేని స్థితిలో యువత జీవితాలు సమాజంపై దాడికి దిగుతున్నారన్నారు.

### సాంప్రదాయమా సక్కదనమా..

పండుగలు అనగానే ముఖ్యంగా ఆడపడుచులు భక్తిశ్రద్ధలను ప్రదర్శించాలనే గొప్పతనంనకు ఆలోచనలను తోడుచేసుకుని పూజలతో కూడిన విశ్వాసం కలిగి ఉంటారన్నది మహిళల విశ్వాసాన్ని బలపరుస్తుందన్నారు.వాళ్లు పూజించే దైవభక్తి సమాజాన్ని సాంప్రదాయమైన పద్ధతిలో నడిపిస్తుందని గుర్తు చేశారు.అదే సందర్భంలో పండుగ వేళా అంటూ తాగుబోతు గుంపులన్నీ మద్యం,తాగుడుకు ప్రాధాన్యతనిస్తూ మహిళలు చేస్తున్న పూజలను భగ్నపరిచే విధంగా ప్రయత్నాలు చేస్తూ మహిళలు నిర్వహిస్తున్న పూజలకు విలువ లేకుండా చేస్తున్నారని అంతేకాకుండా పూజలు నిర్వహిస్తున్న మహిళల పట్ల దురుసుగాను అవమానుషంగాను, మోహంగాను ప్రవర్తిస్తూ ప్రతి కుటుంబంలో మహిళలు ఉంటారని తెలిసినప్పటికీ కుటుంబ సభ్యుల్లోని మహిళలకు విలువనివ్వని వెధవలంతా ఇతర మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడం చేడుగా ప్రవర్తించడం సక్కదనం లాగా భావిస్తున్నారని హెచ్చరించారు.ముఖ్యంగా ప్రతి పండుగ సందర్భంలో సోషల్ మీడియాలో షేర్ చేయబడుతున్న పోస్టుల ఆధారంగా వాటి క్రింద చిల్లర కామెంట్స్ పెడుతున్న వాళ్లంతా మానవజాతి లక్షణాలు కలిగిన వ్యక్తులు కారని దైవభక్తి మూలాలను సమాజానికి అందించాలని సదుద్దేశంతో దేవుళ్ళ పేరుమీద వ్యక్తిగత ఫోటోలను సంధిస్తూ సోషల్ మీడియాలో భక్తిశ్రద్ధలను చాటుకుంటున్న మహిళల పట్ల బూతు పురాణంతో కూడిన కామెంట్స్ పెడుతూ పండుగలవేల మహిళలను తీవ్రంగా అగౌరపరుస్తున్న ఆకతాయిలు ఫేక్ ఐడిలతో సమాజాన్ని చెడుగుడులాడుతున్నారని హెచ్చరించారు.మానవజాతికి పుట్టిన మనుషులైతే సంస్కారవంతమైన విలువలతో జీవిస్తారు గానీ మానవజాతికి జన్మించని ప్రతి ఒక్కడు ఉచ్చరించరాని పదాలు వాడుతూ సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతూ వాళ్ల బూతు పదాలను సమాజం ఏ విధంగా అర్థం చేసుకోవాలో కూడా తెలియకుండా దానిని చూడ చక్కని చక్కదనం లాగా భావిస్తూ సాంప్రదాయాలతో కూడిన సమాజాన్ని సర్వనాశనం చేస్తున్నారని హెచ్చరించారు.దేశంలో ఎక్కడ చూసినా రిజిస్ట్రేషన్ లేని సంస్థలు మనుషులపై, సంస్థలపై వ్యవస్థలపై మహిళలపై పచ్చి బూతులతో రెచ్చిపోతున్నారని అలాంటి చెత్త వెధవలు సమాజానికి చీటపురుగుల్లాగా తయారై పండుగ వేళ మహిళలను మనశ్శాంతి లేకుండా చేస్తున్నారని హెచ్చరించారు.అక్రమంగా పోగు చేసుకున్న సొమ్మునంత తాగుడుకు ఖర్చు చేస్తూ యువతను తాగుడుకు బానిసలు చేయడమే వాళ్ళ లక్ష్యంగా భావిస్తూ దేశంలో ఒక రకమైన కుట్రపూరిత వ్యవస్థలను కుట్రపూరిత సంస్థలను తయారు చేస్తున్నారని తెల్లావారుజామున లేచినద మొదలుకొని నీతి మాటలు వల్లిస్తూ రాత్రి జాముల వరకు లెక్కలేనన్ని కుట్రలను బలపరుచుకొని గుట్టుచప్పుడు కాకుండా పెద్ద మనుషుల్లాగా పెత్తనం చేస్తున్నారన్నారు.ప్రతి మనిషి వీపు వాళ్లకు కనబడదనే విధంగా మనలో ఎన్ని తప్పులున్న వాటిని కప్పిపుచ్చుకొని పక్క వాళ్ళపై కక్ష కట్టడంలో మాత్రం ఎక్కడ వెనకాడకుండా వక్రబుద్ధిని ప్రదర్శిస్తున్న వెధవలకు ప్రతి ఒక్కరు బుద్ధి చెప్పాలన్నారు.మనం జీవిస్తున్న సమాజంలో మనుషులు ఎవరో మానవ మృగాలు ఎవరో మానవత్వం కలిగిన వ్యక్తులు ఎవరో మనిషి రూపంలోని క్రూర జంతువులు ఎవరో తెలియలేని స్థితిలో సాంప్రదాయాలతో నిండిపోయిన సమాజం సర్వనాశనాన్ని భరించాల్సి వస్తుందంటూ స్పష్టం చేశారు.కేవలం మనిషి విలువ అంటే తాగుడు పైస సంపాదన ఇతర వ్యక్తులపై దాడులు వ్యవస్థలను నాశనం చేయడం సమాజంపై జంతు లక్ష్యణాలను ప్రదర్శించడం వాళ్ల వాళ్ల గొప్పతనం అనుకుంటే పొరపాటేనన్నారు.మానవ మృగాలను మంచి వ్యక్తులు లాగా ప్రచారం చేసే బద్మాసుల్లాంటి మేధావులతో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుందంటూ గుర్తు చేశారు.సమాజంపై కక్షగట్టి దారుణాలకు ఒడిగడితే దుష్ట జన్మను బలపరుచుకున్నట్లేనట్టు భావించాల్సి ఉంటుందన్నారు.మన స్వంత కుటుంబాలలో మహిళలకు ఏ విధమైన గౌరవాన్ని ఇస్తామో సమాజంలోని ప్రతి మహిళకు అలాంటి గౌరవాన్ని ఇచ్చి తీరాలని అలాంటప్పుడే మానవ జీవితం సాఫల్యం అవుతుందని గుర్తు చేశారు.సంప్రదాయాలతో పండుగలు జరుపుకునే మహిళలను గౌరవించుకుంటూ సమాజంలో మనవంతు ప్రాధాన్యతను బలపరచాలని కోరారు.ఇతరులను అగౌరవపరచడం వల్లనో ఇతరులను అవమానపరచడం వల్లనో సమాజంలో గుర్తింపును సంపాదించుకుంటామనుకోవడం పచ్చి మోసం లాంటిది అన్నారు.సమాజానికి మనం ఏదైతే ఇవ్వగలుగుతామో దానిని తిరిగి పొందుకోగలమని కాస్తంత కాల పరిమితులు పట్టవచ్చునేమో కానీ కాలం కర్మ సిద్ధాంతాన్ని అందించడంలో ఎక్కడ వెనకాడబోదని హెచ్చరించారు.పండుగల పూట ఉపవాసాలతో దైవభక్తిని చాటుకునే రోజుల్లో నుండి పండుగలు వస్తేనే తాగుబోతులుగా మారి దైవభక్తితో కూడిన పండుగలకు నామరూపం లేకుండా చేయాలని భావించే అసాంఘిక శక్తుల్ని అంతరించకపోతే సాంప్రదాయాలతో కూడిన పండుగలకు దైవభక్తి బదులు తాగుడు భక్తి బలపడుతుందన్నది మాత్రం నిజం అన్నారు.దేవుళ్లను భక్తిశ్రద్ధలతో పూజించాలని హితవు పలికారు.సమాజంలో మంచి చేయాలని అధికారాలు అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని విరమరుస్తూ చెడును మాత్రమే స్వార్థాన్ని మాత్రమే బలపరచాలనుకునే మూర్ఖపు స్వభావం కలిగిన వాళ్ళు మూల్యం చెల్లించుకోక తప్పదు అంటూ హెచ్చరించారు.ఇతరులను వేధించాలనే దుర్బుద్ధి దుర్మార్గులకు మాత్రమే ఉంటుందన్నది పచ్చి నిజం అన్నారు.

# ఆక్వా రైతులకు షాక్..

**కర్నూలు, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లా ఆక్వా రైతులకు రొయ్యల మేత కంపెనీలు కోలుకోలేని షాక్ ఇచ్చాయి. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యల ధరలు సరిగ్గా లేక, పెట్టుబడులు రాక ఇబ్బంది పడుతున్న ఆక్వా రంగానికి ఈ మేత ధరల పెంపు ఒక పెద్ద శాపంగా మారింది. నిన్నటి నుంచే అమల్లోకి వచ్చిన ఈ కొత్త ధరల నిర్ణయం పట్ల జిల్లాలోని ఆక్వా రైతులు తీవ్ర ఆందోళన మరియు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ తాజా ధరల పెంపు ప్రకారం, వనామీ రొయ్యల మేత కిలోపై ఏకంగా 9.35 రూపాయలు పెంచారు. దీంతో వనామీ మేత టన్ను ధర ఇప్పుడు ఏకంగా 1.20 లక్షల రూపాయలకు చేరుకుంది. అలాగే టైగర్ రొయ్యల మేత కిలోపై 12.87 రూపాయలు పెంచడంతో, దీని టన్ను ధర ఏకంగా 1.38 లక్షల రూపాయల రికార్డు స్థాయికి చేరింది. ఇలా అడ్డూఅదుపూ లేకుండా మేత ధరలు పెరగడం వల్ల ఎకరానికి అయ్యే పెట్టుబడి ఖర్చు ఊహించని విధంగా పెరిగిపోతుందని రైతులు వాపోతున్నారు.జిల్లాలో ఎక్కువ శాతం మంది రైతులు వనామీ, టైగర్ రొయ్యల సాగుపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఒకవైపు విద్యుత్ ఛార్జీలు, మందుల ఖర్చులు భారంగా మారిన తరుణంలో, ఇప్పుడు మేత ధరలు కూడా ఈ స్థాయిలో పెరగడంతో తాము కోలుకోలేమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈ మేత ధరల పెంపును నియంత్రించాలని, ఆక్వా రంగాన్ని మరియు రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని పశ్చిమ గోదావరి జిల్లా ఆక్వా రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# విజయదశమి వెనుక బహుజనుల ప్రత్యామ్నాయ చరిత్ర!





**మహిషాసురుడి కథపై భిన్నమైన చారిత్రక, సాంస్కృతిక దృక్కోణాలు**
**పురాణాల్లో అసురుడు.. కొన్ని ఆదివాసీ సంప్రదాయాల్లో పూర్వీకుడు**
**బహుజనుల చరిత్రకు గుర్తింపు కల్పించాల్సిన అవసరం**
**పండుగల వెనుక కథనాలపై చర్చతో విస్తృతమైన చారిత్రక అవగాహన**
**సమానత్వం, సామాజిక న్యాయమే నిజమైన విజయానికి పునాది**
**పురాణాలు,ఆదివాసీ సంప్రదాయాలు, సామాజిక న్యాయంపై ప్రత్యేక కథనం**
**డాక్టర్, బరిగెల శివ**

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

విజయదశమి అంటే చెడుపై మంచి సాధించిన విజయమని సాధారణంగా చెబుతారు. దేశవ్యాప్తంగా దుర్గాదేవి విజయాన్ని వేడుకగా జరుపుకుంటారు. అయితే ఇదే పండుగకు సంబంధించిన మహిషాసురుడి కథను కొన్ని ఆదివాసీ సమాజాలు భిన్నంగా అర్థం చేసుకుంటున్నాయి. ఒకవైపు పురాణాల్లో మహిషాసురుడు దేవతలతో యుద్ధం చేసిన అసురుడిగా కనిపిస్తే.. మరోవైపు కొన్ని ఆదివాసీ సంప్రదాయాల్లో ఆయన పూర్వీకుడిగా, రాజుగా స్మరించబడుతున్నాడు. ఈ రెండు కథనాల మధ్య ఉన్న వ్యత్యాసం బహుజనుల ప్రత్యామ్నాయ చరిత్రపై కొత్త చర్చకు దారితీస్తోంది.

**పురాణాల్లో ఒక కథ.. ఆదివాసీ సంప్రదాయాల్లో మరో జ్ఞాపకం!**

మార్కండేయ పురాణంలోని దేవీమాహాత్మ్యం ప్రకారం, మహిషాసురుడు దేవతలను ఓడించి ఆధిపత్యం సాధిస్తాడు. అతడిని సంహరించేందుకు దుర్గాదేవి అవతరించి యుద్ధంలో విజయం సాధించినట్లు పురాణం వివరిస్తుంది. ఈ కథనం దసరా, దుర్గాపూజ సంప్రదాయాల్లో ప్రధాన స్థానాన్ని పొందింది. అయితే పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ ప్రాంతాల్లోని కొన్ని ఆదివాసీ సమూహాలు మహిషాసురుడిని తమ పూర్వీకుడిగా లేదా రాజుగా గుర్తిస్తూ స్మరించుకునే సంప్రదాయాలను కొనసాగిస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని అసుర, సంతాల్ సమూహాల్లో కనిపించే ఈ సంప్రదాయాలు ప్రాంతాన్ని బట్టి భిన్నంగా ఉంటాయి. అందువల్ల అన్ని ఆదివాసీ సమాజాలూ ఒకే విధమైన అభిప్రాయాన్ని కలిగి ఉన్నాయని చెప్పడం సరికాదు.

**మహిషాసురుడు నిజంగా ఎవరు?**

ఇక్కడే ప్రధాన ప్రశ్న మొదలవుతుంది. మహిషాసురుడు కేవలం పురాణాల్లోని పాత్రనా? లేక కొన్ని సమాజాల సామూహిక జ్ఞాపకాల్లో రాజుగా, పూర్వీకుడిగా నిలిచిన వ్యక్తినా? ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్వతంత్ర చారిత్రక ఆధారాల ఆధారంగా మహిషాసురుడు నిర్దిష్ట కాలంలో జీవించిన రాజు అని నిర్ధారించలేం. అదే సమయంలో తరతరాలుగా కొనసాగుతున్న ఆదివాసీ మౌఖిక సంప్రదాయాలను కూడా విస్మరించలేం. పురాణ కథనం మతపరమైన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తే, మౌఖిక సంప్రదాయం ఒక సమాజపు సాంస్కృతిక జ్ఞాపకాన్ని, గుర్తింపును ప్రతిబింబించవచ్చు. అందుకే ఈ అంశంపై భావోద్వేగాలకే పరిమితం కాకుండా పురావస్తు ఆధారాలు, చారిత్రక పరిశోధనలు, జానపద కథనాలు, ఆదివాసీ సమాజాల స్వరాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**బహుజనుల ప్రత్యామ్నాయ చరిత్ర ఎందుకు ముఖ్యం?**

దళిత-బహుజన, ఆదివాసీ మేధావులు చరిత్రను పరిశీలించేటప్పుడు ఒక ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తుతున్నారు: ప్రధానంగా ప్రచారంలో ఉన్న కథనాలకు భిన్నంగా అణగారిన సమాజాల జ్ఞాపకాలు, సంప్రదాయాలకు కూడా చరిత్రలో తగిన స్థానం లభిస్తున్నదా? ఒకే పురాణ పాత్రను ఒక సంప్రదాయం శత్రువుగా చిత్రిస్తే, మరో సంప్రదాయం పూర్వీకుడిగా గౌరవించవచ్చు. ఈ వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడానికి ఆ సమాజాల జీవన విధానం, చారిత్రక అనుభవాలు, సాంస్కృతిక నేపథ్యాన్ని అధ్యయనం చేయాలి. ప్రత్యామ్నాయ చరిత్ర అంటే ఒక కథనాన్ని తిరస్కరించి మరో కథనాన్ని నిరూపిత సత్యంగా ప్రకటించడం మాత్రమే కాదు. ఇప్పటివరకు తక్కువగా వినిపించిన స్వరాలను వెలుగులోకి తీసుకురావడం, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించడం, చరిత్రపై విస్తృతమైన చర్చకు అవకాశం కల్పించడం కూడా దాని లక్ష్యం.

**పండుగల చరిత్రపై ప్రశ్నించడం తప్పా?**

పండుగల వెనుక ఉన్న కథనాలను ప్రశ్నించడం అంటే ప్రజల విశ్వాసాలను అవమానించడం కాదు. భిన్నమైన సంప్రదాయాలను తెలుసుకోవడం, వాటి మధ్య ఉన్న తేడాలను అర్థం చేసుకోవడం, ఇతరుల సాంస్కృతిక గుర్తింపును గౌరవించడం ప్రజాస్వామ్య సమాజానికి అవసరం. విజయదశమిని కొందరు దుర్గాదేవి విజయంగా జరుపుకుంటే, కొన్ని ఆదివాసీ సమూహాలు మహిషాసురుడిని స్మరించుకోవడం ద్వారా తమ ప్రత్యేకమైన సాంస్కృతిక గుర్తింపును వ్యక్తం చేస్తున్నాయి. ఈ భిన్నత్వాన్ని ఘర్షణకు కారణంగా కాకుండా చారిత్రక అవగాహనకు అవకాశంగా చూడాలి.

**సమానత్వమే నిజమైన విజయానికి పునాది**

బహుజనుల చరిత్రకు గుర్తింపు లభించాలంటే పరిశోధన, విద్య, చారిత్రక ఆధారాల సేకరణ, ఆదివాసీ మౌఖిక సంప్రదాయాల నమోదు వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఏ సమాజపు కథనాన్నీ ఆధారాలు లేకుండా చారిత్రక సత్యంగా ప్రకటించకూడదు. అదే సమయంలో ప్రధాన స్రవంతి కథనాలకు భిన్నంగా ఉన్న సంప్రదాయాలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. విజయదశమి సందర్భంగా ముందుకు రావాల్సిన ప్రధాన ప్రశ్న ఇదే: చరిత్రలో ఎవరి కథలు వినిపిస్తున్నాయి? ఎవరి జ్ఞాపకాలకు ఇంకా గుర్తింపు రావాల్సి ఉంది? భిన్నమైన విశ్వాసాలను గౌరవిస్తూ, అణగారిన సమాజాల చరిత్రను వెలికితీస్తూ, సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం ఆధారంగా సమాజాన్ని నిర్మించడమే నిజమైన విజయానికి అర్థం కావాలి.

# "ఎదురుదాడికి" దిగిన ఎమ్మార్వో

**జిల్లా కలెక్టర్ ను భదునాం చేస్తున్నాడు.**
**రైతు పైకి సామాన్యులను ఉసిగొలుపుతున్నాడు.**
**హైకోర్టు ఆర్డర్ అంటే ఎమ్మార్వో కు ఏమాత్రం గౌరవంలేదు.**
**రైతు కంటెంప్ట్ కేసు వేసే వరకు వేధించాడు.**
**రైతుకు చెందిన ప్రైవేట్ భూమిలో దాదాగిరీ చేస్తున్న ఎమ్మార్వో.**
**రైతును వేధిస్తూ ఆనంద పడుతున్నాడు.**
**రైతును వేధించడమే లక్ష్యంగాపెట్టుకున్న ఎమ్మార్వో కిరణ్ కుమార్**

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

రైతు హక్కులను నాశనం చేయడానికి కంకణ బద్దుడైన హసన్పర్తి ఎమ్మార్వో కిరణ్ కుమార్ ను కఠినంగా శిక్షించాలని ఒక సామాన్య రైతు ఆవేదనతో డిమాండ్ చేస్తున్నాడు.తనకు హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ రెవెన్యూ ఉన్నతాధికారులను తప్పుతో పట్టిస్తూ తనపై షెడ్యూల్ కులాలకు సంబంధించిన సామాన్యులను ఉసిగొలుపుతూ అధికార పదవిని అడ్డం పెట్టుకొని దాడులకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు.సదరు రైతు భూమిని అకారణంగా నిషేధిత జాబితాలో పెట్టడమే కాకుండా హైకోర్టు ఆర్డర్ ను అమలు పరచాల్సిన ఎమ్మార్వో కిరణ్ కుమార్ రైతు జీవితాన్ని నాశనం చేయడానికి సర్వవిధాల ప్రయత్నం చేస్తున్నాడని అందులో భాగంగానే రెవెన్యూ విభాగాన్ని భ్రష్టు పట్టిస్తున్నాడని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారం అడ్డం పెట్టుకొని రైతుల జీవితాలను ఏ విధంగా నాశనం చేయగలమో ఎమ్మార్వో కిరణ్ కుమార్ ను చక్కటి ఉదాహరణగా తీసుకోవడానికి ఎలాంటి సందేహ పడాల్సిన అవసరం లేదంటూ సదరురైతు మనోవేదన చెపుతున్నాడు.తనకు అనుకూలంగా వచ్చినటువంటి హైకోర్టు ఆర్డర్ ను అమలు పరచాలని పలుమార్లు ఎమ్మార్వో ను వేడుకున్నప్పటికీని తనకేం సంబంధం లేనట్టుగా సమస్యను అంటిముట్టనట్టుగా రైతు వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేయడమే కాకుండా హైకోర్టు ఆర్డర్ ను అమలుపరచకపోవడంతో సదరు రైతు తనకు న్యాయం చేయాలంటూ హైకోర్టులో కాంటెంటిఫికేషన్ వేయగా మాపైనే కోర్టుకు వెళతావా అంటూ ఎమ్మార్వో రైతుపై కక్షగట్టి ఎలాగైనా రైతుకు భూమి తనకు చెందకుండా చేసి తన పగను తన కక్షను నెరవేర్చుకోవాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాడని రైతు మనోవేదన చెందుతున్నాడు.ఏ ప్రభుత్వాధికారైనా అధికారమున్నది ప్రజలకు రైతులకు మేలు చేయడానికి గాని కీడు చేయడానికి కాదనేది ఎమ్మార్వో గుర్తించకపోవడం బాధాకరమంటూ రైతు ఇబ్బంది పడుతున్నాడు.రైతు పట్టాదారుల వద్ద కొనుగోలు చేసిన భూమికి షెడ్యూల్ కులాల కోసం రెవెన్యూ అధికారులు కొనుగోలు చేసిన భూమికి ఏ విధమైనటువంటి సంబంధం లేనప్పటికీ ఎమ్మార్వోనే కావాలని రైతును వేధించడం కోసం పక్కా ప్రణాళిక బద్దంగా రైతు జీవితాన్ని నాశనం చేస్తున్నాడని పలువురు హెచ్చరిస్తున్నారు.జిల్లా కలెక్టర్,అడిషనల్ కలెక్టర్,ఆర్డీవో ముందు,బహిరంగ చర్చకు రావాలంటూ హసన్పర్తి ఎమ్మార్వో కిరణ్ కుమార్ కు జై భీమ్ సంస్థ బహిరంగ సవాల్ విసిరుతుంది.అధికారం అడ్డం పెట్టుకొని రైతు జీవితాన్ని ఏ విధంగా నాశనం చేస్తున్నాడో జిల్లా రెవెన్యూ ఉన్నత అధికారుల ముందు ఆధారాలతో సహా నిరూపించడానికి జై భీమ్ సంస్థ ప్రతినిధులు సిద్ధంగా ఉన్నారని ఎమ్మార్వో అట్టి 360 సర్వేనెంబర్ లో గల భూమి రైతుది కాదా నిరూపించడం కోసం కార్యాలయంలోని తగిన ఆధారాలను సిద్ధపరచుకొని బహిరంగ చర్చకు రావాలంటూ పిలుపునివ్వడం జరిగింది.ఎమ్మార్వో సదరు సర్వేనెంబర్ లో గల భూమి పట్టదారదు కాదని నిరూపించి తన నిజాయితీని కాపాడుకోవాలని లేనిపక్షంలో తన ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోవాలంటూ జై భీమ్ సంస్థ ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు.వార్తలు రాస్తున్న జై భీమ్ సంస్థ ప్రతినిధులపై బెదిరింపులతో కూడిన మానసిక దాడులను ప్రదర్శిస్తున్న ఎమ్మార్వో ఇతర జర్నలిస్టులతో సంప్రదింపులు చేస్తూ కేవలం జై భీమ్ సంస్థలో మాత్రమే తన గూర్చి రాస్తుందని తెలుపుతూ తను నిజాయితీ పరుడునని ప్రకటించుకుంటూ రైతు పైకి ఇతర పాత్రికేయ మిత్రులను షెడ్యూల్ కులాలను ఉసిగొల్పుతూ తన నిజాయితీని చాటిచెప్పుకుంటున్నాడు.ఇంత స్పష్టంగా ఒక ఎమ్మార్వో



అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ హైకోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తూ కాంటెంప్ట్ పిటిషన్ ధిక్కరిస్తూ రైతుపై దాడికి పాల్పడడం తెలంగాణ చరిత్రలో బహుశా ఇలాంటి సంఘటనలు చాలా అరుదుగా చూస్తామంటూ పలువురు మేధావులు ఎమ్మార్వోను హెచ్చరిస్తున్నారు.రైతులకు న్యాయం చేయకపోయినా పర్వాలేదు గాని అన్యాయం చేయకూడదనే ప్రాథమిక సూత్రాన్ని బలంగా విశ్వసిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి ఎమ్మార్వో ను పెంచి పోషించడం వెనకాల ఆంతర్యమేమిటో ప్రజలకు తెలియజేయాలంటూ సదరు రైతు పడుతున్న బాధను ఇతర రైతులు ప్రశ్నిస్తున్నారు.జిల్లా కలెక్టర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ జిల్లా ఆర్డీవో తక్షణమే స్పందించి సదరు రైతు భూమితో పాటు రైతు ప్రాణానికి రక్షణగా నిలవాలని ఎమ్మార్వో ఆగడాల నుండి ఎమ్మార్వో ఎదురుదాడి నుండి ఎమ్మార్వో రైతును వేదిస్తున్న మానసిక ఒత్తిడి నుండి, ఎమ్మార్వో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న విధానాల నుండి రైతును రైతు భూమిని కాపాడాలని కోరనైనది.

**నిజంపై ఎమ్మార్వో నిలువెత్తు దాడి త్వరలో.....**

## 18వ డివిజన్ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా బరిగెల ప్రకాష్ (బిగ్గు)

**యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. పార్టీ విజయమే లక్ష్యం**



వరంగల్, 19 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)

వరంగల్ నగరంలోని 18వ డివిజన్ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా బరిగెల ప్రకాష్ (బిగ్గు) నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనకు ఈ బాధ్యత అప్పగించేందుకు సహకరించిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డీసీసీ అధ్యక్షుడు అయూబ్, వరంగల్ తూర్పు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం, మాజీ కార్పొరేటర్ జన్ను రవి, డీసీసీ జనరల్ సెక్రటరీ గోరంట్ల రాజులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందనడానికి తన నియామకమే నిదర్శనమని ప్రకాష్ పేర్కొన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, యువత సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.రాబోయే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని, ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ 18వ డివిజన్ నుంచి పార్టీకి మెజారిటీ సాధించేందుకు శ్రమిస్తానని వెల్లడించారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ, నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు.తన నియామకానికి సహకరించిన నాయకులకు, యువజన నాయకులకు, పార్టీ కార్యకర్తలకు బరిగెల ప్రకాష్ (బిగ్గు) హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## చైత్యభూమిలో అంబేద్కర్‌కు ఘన నివాళులు

**రాజ్యాంగ విలువల పరిరక్షణకు యువత కృషి చేయాలి**



ముంబై, 19 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ, తెలంగాణ రాష్ట్ర నాయకులు ఘన నివాళులర్పించారు. ముంబైలోని దాదర్ చైత్యభూమిని సందర్శించిన జాతీయ కార్యదర్శి డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి శ్రీమన్, రాష్ట్ర కార్యదర్శి ఎన్. శ్రీకాంత్, జాతీయ కార్యవర్గ సభ్యుడు కె. ధర్మేంద్ర అంబేద్కర్‌కు పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తన జీవితాంతం సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, మానవ గౌరవం కోసం పోరాడారని పేర్కొన్నారు. అణగారిన, అణచివేయబడిన వర్గాల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలు నేటికీ ప్రజాస్వామ్యానికి, సామాజిక న్యాయ సాధనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు.కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా అంబేద్కర్ సాగించిన పోరాటాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి, కుల వివక్షకు తావులేని సమాజ నిర్మాణానికి యువత ముందుండాలని నాయకులు పిలుపునిచ్చారు.

## గిరిజన బాలుర వసతి గృహానికి శంకుస్థాపన

**రూ.2.5 కోట్లతో నిర్మాణం.. త్వరలో బాలికల వసతి గృహానికి కూడా శంకుస్థాపన : మంత్రి పొంగులేటి**

ఏదులాపురం, 19 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)



గిరిజన విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీ 22వ వార్డులో రూ.2.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గిరిజన సంక్షేమ శాఖ బాలుర పోస్ట్‌మెట్రిక్ వసతి గృహ భవనానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన వసతి సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. బాలుర వసతి గృహ నిర్మాణంతో పాటు త్వరలోనే బాలికల వసతి గృహ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు.అనంతరం ముత్తగూడెం గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాల మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV

# తెలంగాణ ఓపెన్ పాఠశాలలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

**నవంబర్ 12 వరకు దరఖాస్తులకు అవకాశం**

**హైదరాబాద్ , 19 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**




తెలంగాణ ఓపెన్ పాఠశాల ద్వారా 2026-27 విద్యా సంవత్సరానికి పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే గడువును నవంబర్ 12 వరకు పొడిగించారు.

**పదో తరగతి ప్రవేశాలకు కావాల్సిన పత్రాలు:**

ఏదైనా తరగతికి సంబంధించిన చదువు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఫొటో, సంతకం- చరవాణి నంబరు, ఈ-మెయిల్ చిరునామా. ఇంటర్మీడియట్ ప్రవేశాలకు కావాల్సిన పత్రాలు: పదో తరగతి మార్కుల జాబితా కుల ధ్రువీకరణ పత్రం. ఆధార్ కార్డు. ఫొటో, సంతకం. చరవాణి నంబరు, ఈ-మెయిల్ చిరునామా.

**అర్హతలు:**

పదో తరగతిలో ప్రవేశం పొందేందుకు గతంలో ఏదైనా తరగతి చదివిన ధ్రువీకరణ పత్రం ఉండాలి. ఇంటర్మీడియట్‌లో ప్రవేశం పొందాలంటే పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. దరఖాస్తులకు చివరి తేదీ: నవంబర్ 12, 2026.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు

**కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి**
**ప్రభుత్వ సాయం అందేలా కృషి చేస్తామని హామీ**



**పెద్ద కొర్పోల్, 19 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

నెక్కొండ మండలం పెద్ద కొర్పోల్ గ్రామానికి చెందిన దుర్గం రమ అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెండే రవీందర్, పడాల రవికుమార్, పడాల రాజ్‌కుమార్, జిల్లా ఎస్సీ సెల్ ప్రచార కార్యదర్శి బిర్రు చందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గాజుల రాము, సొసైటీ డైరెక్టర్ మట్టే వెంకటయ్య, వార్డు సభ్యులు బాధావత్ కాంతి, విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ జమండ్ల రాములు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పరుపాటి కొమురన్న, చిలువేరి యాకయ్య, కన్న శంకర్, గుర్రం జంపాలు, బండారి జంపాలు తదితరులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దుర్గం రమ మృతి బాధాకరమని, ఆమె కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్.. పొదుపు బాటలో ప్రభుత్వం!

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో విద్యుత్, నీటి వినియోగం గణనీయంగా పెరిగింది. మరోవైపు ఉత్పత్తి, లభ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పొదుపు చర్యలతో పాటు ప్రత్యామ్నాయ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని ఆదేశాలు జారీ చేసింది. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ మేరకు ఉన్నతాధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. పగటి వేళల్లో అత్యవసరమైతే తప్ప ఎయిర్ కండిషనర్లను (ఏసీ) వినియోగించవద్దని, వాటిని కూడా 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్దే నిర్వహించాలని స్పష్టం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా లేనప్పటికీ, వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరాయంగా సరఫరా అందిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు ఎలాంటి విద్యుత్ కోతలు విధించడం లేదని, పారిశ్రామిక యాజమాన్యాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అన్ని థర్మల్ పవర్ స్టేషన్లలో విద్యుత్ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే తాగునీరు, విద్యుత్ కొరతను నివారించేందుకు క్షేత్రస్థాయిలో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంజయ్ జాజు సూచించారు. ఈ అంశంపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం, కేబినెట్ సబ్-కమిటీ భేటీ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. స్థానిక నీటి వనరుల నుంచి వ్యవసాయానికి అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడేస్తుండటంతో, విద్యుత్ లోడ్ పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని ఇంధన శాఖ అధికారులు సమావేశంలో వివరించారు. మంజీరా, సింగూరు రిజర్వాయర్ల నుంచి నీటి లభ్యత లేకపోవడంతో, అక్కడి నుంచి అందాల్సిన 110 మిలియన్ గ్యాలన్ల నీటిని మిషన్ భగీరథ (60 వీ+ఐ), కృష్ణా నది వంటి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా సర్దుబాటు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి అవసరాలకు తప్ప నిర్మాణాలకు, ఇతర పనులకు కొత్త బోర్ల తవ్వకానికి అనుమతులు మంజూరు చేయవద్దని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ స్పష్టం చేశారు. నగరంలో మున్సిపల్ నల్లా కనెక్షన్లకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడ్పుతున్న వారిపై 'హైడ్రా' సహకారంతో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 1 నుంచి నిర్మాణాలకు గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని (ఎస్‌టీపీ వాటర్) సరఫరా చేయనున్నట్లు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గుతున్నాయని, తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేస్తున్నామని మరో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తెలిపారు.

# రావణవధకు పటిష్ట పోలీస్ బందోబస్తు





**భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు**
**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా**

**వరంగల్, 19 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ నగరంలోని ఉర్సుగుట్ట రంగలీలా మైదానంలో అక్టోబర్ 20న నిర్వహించనున్న రావణవధ కార్యక్రమానికి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా తెలిపారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి పోలీస్ కమిషనర్ ఉర్సుగుట్ట రంగలీలా మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖులు, ప్రజలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

**భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు**

దసరా ఉత్సవాలు, రావణవధ కార్యక్రమం నేపథ్యంలో వరంగల్ నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు అమలు చేయనున్నట్లు సీపీ తెలిపారు. ఆంక్షలు అమలులో ఉన్న సమయంలో అనుమతి లేని భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశించరాదని స్పష్టం చేశారు. భారీ వాహనాల డ్రైవర్లు ట్రాఫిక్ పోలీసుల సూచనల మేరకు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించి సహకరించాలని కోరారు.

**పోలీస్ కమిషనర్ సూచనలు** ట్రాఫిక్ నిబంధనలు పాటించండి:

రావణవధ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు ట్రాఫిక్ పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలి. నిర్దేశిత ప్రదేశాల్లోనే పార్కింగ్: వాహనాలను పోలీసులు సూచించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలపాలి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదు. ముందుగానే చేరుకోండి: రద్దీని దృష్టిలో ఉంచుకుని వీలైనంత ముందుగా కార్యక్రమ ప్రాంగణానికి చేరుకోవాలి. ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోండి: ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉన్నప్పుడు పోలీసులు సూచించిన మార్గాల్లోనే ప్రయాణించాలి. భారీ వాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి: ఆంక్షలు అమలులో ఉన్న సమయంలో అనుమతి లేని భారీ వాహనాలను నగరంలోకి తీసుకురాకూడదు. అత్యవసర సేవలకు ఆటంకం కలిగించవద్దు: అంబులెన్సులు, ఇతర అత్యవసర సేవల వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు సృష్టించకూడదు. చిన్నారులు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ: పిల్లలు తప్పిపోకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. పోలీసులకు సహకరించండి: విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో వ్యవహరించాలి. ప్రజల భద్రతే ప్రాధాన్యం:రావణవధ కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రాయల ప్రభాకర్‌రావు, ఏసీపీలు నర్సింహారావు, ప్రశాంత్‌రెడ్డి, మధుసూదన్, సదయ్య, సత్యనారాయణ, సీఐలు కర్రె స్వామి, మంగిలాల్, సుజాత, ఎస్ఐలు, ఇతర శాఖల ఉన్నతాధికారులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన పెద్ది స్వప్న





**ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు పరామర్శ.. బాధితులకు ధైర్యం**

**లెంకాలపల్లి, 19 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న లెంకాలపల్లి, అనుములోనిపల్లి గ్రామాల్లో పర్యటించి ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, శోకసంద్రంలో ఉన్న వారికి ధైర్యం చెప్పారు.మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్న తొలుత లెంకాలపల్లి గ్రామంలో ప్రమాదంలో మృతి చెందిన నానబోయిన హేమంత్ కుటుంబాన్ని పరామర్శించారు. హేమంత్ తల్లిదండ్రులు నానబోయిన పావని, కిరణ్‌లను కలిసి ఓదార్చారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన గ్రామ సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి, కస్తూరి రవీందర్‌ల కుమారులు కస్తూరి శివ, పవన్ కుమార్‌లను కలిసి సానుభూతి తెలిపారు.అనంతరం అనుములోనిపల్లి గ్రామానికి వెళ్లిన పెద్ది స్వప్న.. మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మామిండ్ల కుమారస్వామి కుమార్తెలను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు, ఉద్యమకారుడు ఆకుల సాంబరావు, లెంకాలపల్లి బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మామిండ్లపల్లి రాజు, మాజీ ఎంపీటీసీ గడ్డమీది సృజనా రత్నాకర్,



యువజన నాయకులు మామిండ్ల వెంకటేష్, నాతి రాజు, ఏరుకొండ చిరంజీవి, యాదండ్ల నాగరాజు, సీనియర్ నాయకుడు యాదండ్ల కుమారస్వామి, వార్డు సభ్యులు గడ్డమీది బాబు, ఈరబోయిన రమేష్, ఉపాస చందర్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నానబోయిన రవి, నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ఎలబోయిన రవితో పాటు పలువురు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి చుట్టూ రాజకీయాలు

**హైదరాబాద్, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**

సింగరేణి చుట్టూ రాజకీయాలు వేడెక్కాయి. సింగరేణిని దెబ్బతీస్తున్నారంటూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య విమర్శల పర్వం కొనసాగుతోంది. సింగరేణిలో నెలకొన్న నష్టాలకు, ప్రస్తుత దుస్థితికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తుండగా? ప్రభుత్వ వైఫల్యాలే సింగరేణి దుస్థితికి కారణమని కేటీఆర్ విమర్శిస్తున్నారు. సుమారు 3,000 కోట్ల రూపాయల బొగ్గు దిగుమతి కుంభకోణం జరిగిందని ఆరోపించారు. అయితే సింగరేణి అంశంపై ఎలాంటి విచారణకైనా సిద్ధమని సీఎం రేవంత్ సవాల్ విసిరారు.సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిపోవడం, విదేశీ బొగ్గును దిగుమతి చేసుకుంటూ ఉండడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కోసం గ్రేడ్-9 బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలనే ప్రతిపాదనపై సీబీఐ, ఈడీ లేదా ఐటీ విభాగాలతో స్వతంత్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విదేశీ బొగ్గు దిగుమతుల వల్ల సుమారు 3,000 కోట్ల రూపాయల కుంభకోణం జరిగే అవకాశం ఉందని చెప్పారు. లాజిస్టిక్స్, ప్రొక్యూర్‌మెంట్ డెసిషన్స్‌లో భారీగా కమిషన్లు చేతులు మారుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. అంతేకాకుండా, గతంలో సింగరేణి ద్వారా సరఫరా కావాల్సిన బొగ్గును క్రమంగా తగ్గించి, విదేశీ దిగుమతుల వైపు మొగ్గు చూపేలా ప్లాన్ చేసారని ఆయన మండిపడ్డారు. సింగరేణి ఉత్పత్తి 2023-24లో సుమారు 70.02 మిలియన్ టన్నుల నుంచి 2025-26 నాటికి 58 మిలియన్ టన్నులకు పడిపోయిందని, సంస్థ రావాల్సిన బకాయిలు, చెల్లింపులపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగా స్పందించారు. విదేశీ బొగ్గు దిగుమతి వ్యవహారంపై ఏ దర్యాప్తు సంస్థతోనైనా విచారణ జరిపించడానికి ప్రభుత్వం సిద్ధమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే యాదాద్రి ప్లాంట్ కోసం విదేశాల నుంచి గ్రేడ్-9 బొగ్గును దిగుమతి చేసుకునేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆయన ఆధారాలతో సహా వివరించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల సింగరేణి సంస్థను క్రమంగా పక్కనబెట్టి, కొందరికి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. యాదాద్రి ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తి వ్యయం ఇతర కేంద్రాలతో పోలిస్తే భారీగా పెరిగిందని, దీనివల్ల ప్రజలపై అదనపు భారం పడుతోందని ప్రభుత్వం పేర్కొంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒప్పందాలు, అప్పట్లో ఎన్జీటీలో దాఖలైన పిటిషన్లు అన్నీ సింగరేణికి నష్టం కలిగించేలా ఉన్నాయని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు.సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిది. ఇటువంటి కంపెనీపై అధికార, ప్రతిపక్షాల మధ్య జరుగుతున్న ఈ రాజకీయ పోరు సంస్థ ఉనికిని, కార్మికుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. బొగ్గు దిగుమతులు, ఉత్పత్తి పడిపోవడం, అంచనా వ్యయాల పెంపు వంటి అంశాలపై రెండు పార్టీలు పరస్పరం అవినీతి ఆరోపణలు గుప్పించుకోవడం రాష్ట్రంలో రాజకీయ చర్చకు దారితీసింది. ఈ వివాదానికి తెరపడాలంటే సమగ్రమైన నిష్పాక్షిక విచారణ జరిగి, వాస్తవాలు ప్రజల ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# కర్నూలు మేయర్ పీఠం కోసం అత్తాకోడళ్ల పోటీ..

**కర్నూలు, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**

కర్నూలు రాజకీయాల్లో ఆసక్తికరమైన పోరు తెరపైకి వచ్చింది. మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలనే లక్ష్యంతో వేర్వేరు పార్టీల నుంచి బరిలోకి దిగుతున్న ఇద్దరు మహిళల మధ్య ఉన్న కుటుంబ సంబంధాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఒకరు తెలుగుదేశం పార్టీ తరఫున విజయ ప్రత్యూష కాగా, మరొకరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి సుశీల. బంధుత్వం ఒకవైపు.. రాజకీయ ప్రత్యర్థిత్వం మరోవైపు అన్నట్లుగా సాగుతున్న ఈ వ్యవహారం స్థానికంగా ఆసక్తిని పెంచుతోంది. సాధారణంగా ఎన్నికల సమయంలో ప్రత్యర్థి పార్టీల నాయకుల మధ్య విమర్శలు, పోటీ సహజమే. అయితే ఒకే కుటుంబానికి చెందినవారు వేర్వేరు పార్టీల తరఫున కీలక పదవుల కోసం పోటీ పడితే ఆ రాజకీయ సమీకరణాలు మరింత ఆసక్తికరంగా మారతాయి. కర్నూలు మేయర్ పదవికి సంబంధించి ఇప్పుడు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. కుటుంబంలో అత్తాకోడళ్ల వరుసలో ఉన్న ఇద్దరు మహిళలు రాజకీయంగా ఒకరికొకరు ఎదురుగా నిలవడం ఈ పోటీకి ప్రత్యేకతను తీసుకొచ్చింది. తెలుగుదేశం పార్టీ తరఫున ముందుకు వస్తున్న బొల్లెద్దుల విజయ ప్రత్యూషకు గతంలో 52వ వార్డు కార్పొరేటర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఆమె టీడీపీ సీనియర్ నాయకుడు బొల్లెద్దుల రామకృష్ణ కుమార్తె. స్థానిక రాజకీయాలపై అవగాహన, గతంలో ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవం తనకు అనుకూలంగా మారుతాయని ఆమె వర్గం భావిస్తోంది. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మద్దతు, పార్టీ అధిష్ఠానం ఆశీస్సులు కూడా తన రాజకీయ ప్రయాణానికి బలాన్నిస్తాయని విజయ ప్రత్యూష అనుచరులు ఆశిస్తున్నారు. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున సుశీల పేరు చర్చలో ఉంది. ఆమెకు మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ కుటుంబంతో సంబంధాలు ఉండటంతో పాటు, పార్టీ శ్రేణుల మద్దతు తనకు కలిసివస్తుందని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. స్థానికంగా పార్టీకి ఉన్న బలం, నాయకుల సహకారం మేయర్ పదవిని దక్కించుకునే ప్రయత్నంలో కీలకంగా మారవచ్చు. దీంతో ఇరువర్గాల మధ్య పోటీ రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఇద్దరి మధ్య ఉన్న బంధుత్వమే ఈ వ్యవహారంలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. సుశీల కుమారుడిని విజయ ప్రత్యూష సోదరి వివాహం చేసుకుంది. ఈ సంబంధం కారణంగా వీరిద్దరూ అత్తాకోడళ్ల వరుసలోకి వస్తారు. కుటుంబ వేడుకల్లో కలుసుకునే వీరు రాజకీయ వేదికపై ప్రత్యర్థులుగా నిలవాల్సిన పరిస్థితి రావడం స్థానికంగా చర్చలకు దారితీస్తోంది. అయితే మేయర్ పదవిని ఎవరు దక్కించుకుంటారనేది కేవలం కుటుంబ నేపథ్యం లేదా వ్యక్తిగత పరిచయాలపై ఆధారపడి ఉండదు. పార్టీ బలం, కార్పొరేటర్ల మద్దతు, రాజకీయ వ్యూహాలు, ఎన్నికల సమీకరణాలు వంటి అనేక అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి.

**టీడీపీ నుంచి ప్రత్యూష.. వైసీపీ నుంచి సుశీల**

కర్నూలు మేయర్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో టీడీపీ తరఫున బొల్లెద్దుల ప్రత్యూష, వైసీపీ తరఫున ఉతకల్ల సుశీల పోటీ పడుతున్నారు. వీరిద్దరి మధ్య రాజకీయ ప్రత్యర్థిత్వం ఉన్నప్పటికీ, కుటుంబపరంగా దగ్గరి సంబంధం ఉంది. ప్రత్యూష సోదరి ప్రియాంకను సుశీల కుమారుడు భార్గవ్ వివాహం చేసుకున్నారు. ఈ బంధం కారణంగా సుశీల, ప్రత్యూషకు అత్త అవుతారు. ఇప్పుడు ఒకే కుటుంబానికి చెందిన ఈ ఇద్దరు మహిళలు మేయర్ పీఠం కోసం పోటీ పడుతుండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఉతకల్ల సుశీల కుటుంబానికి రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. ఆమె భర్త మణి గాంధీ గతంలో కోడుమూరు ఎమ్మెల్యేగా పనిచేశారు. సుశీల మామ శిఖామణి కూడా కోడుమూరు నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో సుశీలకు రాజకీయ కుటుంబ నేపథ్యం బలంగా ఉంది. మరోవైపు, బొల్లెద్దుల ప్రత్యూష కూడా రాజకీయాల్లో అనుభవం ఉన్న నాయకురాలే. కర్నూలు 51వ డివిజన్ నుంచి గత ఐదేళ్లపాటు కార్పొరేటర్‌గా పనిచేశారు. ఆమె తండ్రి రామకృష్ణ మంత్రి టీజీ భరత్‌కు అనుచరుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి మద్దతుతో ప్రత్యూషకు మేయర్ అభ్యర్థిగా అవకాశం లభించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**అత్త గెలుస్తుందా? కోడలు విజయం సాధిస్తుందా?**

ఒకవైపు టీడీపీ, మరోవైపు వైసీపీ.. రెండు పార్టీల మధ్య పోటీకి కుటుంబ బంధం మరింత ఆసక్తిని జోడిస్తోంది. రాజకీయ అనుభవం, పార్టీ బలం, కార్పొరేటర్ల మద్దతు వంటి అంశాలు ఫలితాన్ని ప్రభావితం చేయనున్నాయి. చివరకు అత్త సుశీల విజయం సాధిస్తారా? లేక కోడలు ప్రత్యూష మేయర్ పీఠాన్ని దక్కించుకుంటారా? అనేది ఆసక్తికరంగా మారింది. కర్నూలు మేయర్ ఎన్నికల ఫలితం కోసం రాజకీయ వర్గాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. ప్రజా సమస్యలపై అవగాహన, అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టత కూడా నాయకుల రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేయగలవు. కర్నూలు నగర ప్రజలకు ఈ పోటీ ఆసక్తికరంగా కనిపిస్తున్నప్పటికీ, చివరకు మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందనేది రాజకీయ పరిణామాలపైనే ఆధారపడి ఉంటుంది. కుటుంబ బంధాలు ఎన్నికల పోటీని ఎంతవరకు ప్రభావితం చేస్తాయి? పార్టీ విధేయతకు ఓటర్లు ఎంత ప్రాధాన్యం ఇస్తారు? ఈ ప్రశ్నలకు రాబోయే పరిణామాలు సమాధానం చెప్పనున్నాయి. అత్తాకోడళ్లుగా బంధుత్వం కలిగిన ఈ ఇద్దరు మహిళల రాజకీయ పోటీ కర్నూలు రాజకీయాల్లో ఎలాంటి మలుపులు తీసుకొస్తుందో వేచి చూడాలి.

# 5 వార్డుల టీడీపీ ఏకగ్రీవం

**అనంతపురం, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**

అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేతులెత్తేశారు. తాడిపత్రి మున్సిపాలిటీలో టీడీపీ అధికారికంగా తన బోణీ కొట్టింది. నామినేషన్ల ప్రక్రియ ముగిసే సమయానికి తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 5 వార్డులను టీడీపీ ఏకగ్రీవంగా కైవసం చేసుకుని తన ఆధిపత్యాన్ని చాటుకుంది. తాడిపత్రి మున్సిపాలిటీలోని 32, 33, 11, 14 , 45వ వార్డుల్లో ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఎవరూ నామినేషన్లు వేయలేదు. ఈ వార్డుల్లో టీడీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, పోటీగా నిలబడేందుకు వైఎస్సార్‌సీపీ తరఫున కనీసం ఒక్క అభ్యర్థి కూడా ముందుకు రాలేదు. గతంలో తాడిపత్రిలో ఏకచత్రాధిపత్యం చలాయించామని చెప్పుకునే వైసీపీకి, ఇప్పుడు కనీసం బి-ఫామ్ ఇచ్చి పోటీకి నిలబెట్టేందుకు అభ్యర్థులు కరువవ్వడం చర్చనీయాంశమైంది. అభ్యర్థులు లభించకపోవడంతో నామినేషన్లు పడక ఈ ఐదు వార్డులు టీడీపీ పరమయ్యాయి. 37వ వార్డులో స్వయంగా జేసీ ప్రభాకర్ రెడ్డి కౌన్సిలర్‌గా నామినేషన్ వేశారు. ఆయనపై వైసీపీ అభ్యర్థి నిలబడ్డారు. గుంత కల్ మున్సిపాలిటీలో మొత్తం 32 వార్డులకు గాను వైసీపీ కేవలం 8 వార్డుల్లో మాత్రమే అభ్యర్థులను నిలబెట్టుకోగలిగింది. మిగిలిన 24 వార్డుల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులే దొరక్కపోవడంతో వైసీపీ పూర్తిగా చేతులెత్తేసింది. ఎమ్మెల్యే జయరాం వర్గం క్షేత్రస్థాయిలో వేసిన ఎత్తుగడలు, బూత్ స్థాయి వ్యూహాల ముందు ప్రతిపక్ష వైసీపీ కనీస పోటీ కూడా ఇవ్వలేక విఫలమైంది. ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలు నిర్ణయాలు, ఆధిపత్య ధోరణితో వ్యవహరించిన వైఎస్సార్‌సీపీకి, ఇప్పుడు అనంతపురం జిల్లా ప్రజలు, స్థానిక నేతలే గట్టి పాఠం చెప్పారనే వ్యాఖ్యలు వినపడుతున్నాయి. నామినేషన్ల దశలోనే మున్సిపాలిటీలు, వార్డుల వారీగా వైసీపీ అభ్యర్థులు కరువై మైదానం వదిలి వెళ్లడం జిల్లా ముఖ్య నేతల్ని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

# ప్రపంచబ్యాంక్, ఏడీబీ మెచ్చిన అమరావతి పురోగతి

**విజయవాడ, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో మరో చారిత్రాత్మక ఘట్టం చోటుచేసుకోబోతోంది. రాజధాని ప్రాంతంలో జరుగుతున్న పనుల వేగం, కార్మికుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ , ఆధునిక మౌలిక వసతుల కల్పనపై ప్రపంచబ్యాంక్ , ఆసియా అభివృద్ధి బ్యాంక్ సంతృప్తి వ్యక్తం చేశాయి. ప్రణాళికాబద్ధమైన నగరాల నిర్మాణంలో అమరావతి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక స్థానాన్ని దక్కించుకోనుందని ఈ అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ప్రతినిధులు ప్రశంసించారు. రాజధాని నిర్మాణం నిధుల కొరత లేకుండా వేగంగా ముందుకు సాగేలా, ఏపీ సీఆర్‌డీఏ కోరిన మరో రూ. 15,000 కోట్ల అదనపు రుణ ప్రతిపాదనలకు ఈ బ్యాంకులు పచ్చజెండా ఊపాయి. ప్రస్తుతం అమరావతిలో రూ. 52,000 కోట్ల అంచనా వ్యయంతో 102 రకాల కీలక పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే కేటాయించిన నిధులకు అదనంగా మరో రూ. 15,000 కోట్లు అందనుండటంతో హైకోర్టు, అసెంబ్లీ భవనాలు, సచివాలయ ప్రాజెక్టులు, ఐకానిక్ నిర్మాణాలు , ఉద్యోగుల గృహసముదాయాల నిర్మాణాల్లో మరింత పురోగతి రానుంది. ప్రపంచ బ్యాంక్ బృందం ఇటీవల క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల నాణ్యతను, నిర్దేశిత గడువు ప్రకారం సాగుతున్న తీరును సమీక్షించిన అనంతరం ఈ అదనపు నిధుల మంజూరుకు సుముఖత వ్యక్తం చేయడం పనుల పారదర్శకతకు నిదర్శనంగా నిలిచింది. కేవలం భవనాల నిర్మాణమే కాకుండా, రాబోయే తరాలకు అనుగుణంగా గ్రీన్ అండ్ క్లైమేట్-రెసిలెంట్ నగరంగా అమరావతిని రూపుదిద్దుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఉపయోగిస్తూ, డ్రైనేజీ వ్యవస్థ, ఫ్లడ్ మేనేజ్‌మెంట్ మరియు స్మార్ట్ లాజిస్టిక్స్ కారిడార్లను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నారు. నూతనంగా సమకూరే నిధుల నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రత్యేక ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌ను నియమించేందుకు సీఆర్‌డీఏ సన్నాహాలు చేస్తోందిఈ భారీ అంతర్జాతీయ నిధుల ప్రవాహంతో అమరావతికి మౌలిక సదుపాయాలే కాకుండా, అంతర్జాతీయ పెట్టుబడులు, పారిశ్రామిక పురోగతి , ఉపాధి అవకాశాలు భారీగా పెరగనున్నాయి. ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో నిర్మాణం జరుపుకుంటున్న అమరావతి, ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రీన్ ఫీల్డ్ ప్లాన్డ్ సిటీల్లో ఒకటిగా నిలిచే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

# కాంగ్రెస్ తరపున ఆమంచి వ్యక్తిగత పోరాటం

**చీరాల, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సమరం ఆసక్తికరంగా మారుతోంది. ప్రధానంగా అధికార టీడీపీ-కూటమికి, పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి మధ్య హోరాహోరీ పోరుకు రంగం సిద్ధమైంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆమంచి కృష్ణమోహన్ క్షేత్రస్థాయిలో వేస్తున్న వ్యూహాత్మక అడుగులు చీరాల పురపోరును ఒక్కసారిగా వేడెక్కించాయి. ఇతర పార్టీల నుంచి కీలక నేతలను చేర్చుకుంటూ కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో తన పట్టును బలపరుచుకుంటోంది. ఈ క్రమంలోనే చీరాల రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. చీరాల బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొత్త మాసు సురేష్ తన అనుచరులతో కలిసి ఆమంచి కృష్ణమోహన్ సమక్షంలో అధికారికంగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పొత్తులు, స్థానిక రాజకీయంలో అసంతృప్తి చెంది ఆయన కాంగ్రెస్ వైపు అడుగులు వేసినట్లు తెలుస్తోంది. బొంబే సురేష్ చేరికతో పట్టణ పరిధిలో వ్యాపార, సామాజిక సమీకరణాల్లో కాంగ్రెస్ బలం మరింత పెరిగిందని, స్థానిక పోరులో ఇది కాంగ్రెస్‌కు అదనపు బలాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. చీరాల మున్సిపాలిటీలోని మొత్తం 44 వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను బరిలోకి దింపుతున్నట్లు ఆమంచి కృష్ణమోహన్ స్పష్టం చేశారు. ప్రతి వార్డులోనూ బలమైన అభ్యర్థులను నిలబెట్టి, టీడీపీ కూటమికి గట్టి పోటీ ఇచ్చేందుకు ఆయన పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారు. స్వయంగా రంగంలోకి దిగి వార్డుల వారీగా ఆశావహుల ఎంపిక, ప్రచార వ్యూహాలను ఆమంచి పర్యవేక్షిస్తున్నారు. దీంతో చీరాల పురపాలక పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు పూర్తిస్థాయిలో సమాయత్తమవుతున్నాయి. అధికార బలంతో పాటు స్థానిక శాసనసభ్యుల మద్దతుతో మున్సిపాలిటీపై పట్టు సాధించాలని టీడీపీ ప్రణాళికలు రచిస్తోంది. ఆమంచి కృష్ణమోహన్ సారథ్యంలోని కాంగ్రెస్ గట్టి సవాలు విసురుతుండటం కొరకరాని కొయ్యగా మారింది. చీరాల మున్సిపల్ ఎన్నికలు కేవలం స్థానిక పోరుగానే కాకుండా, ఇద్దరు కీలక నేతల ప్రతిష్ఠాత్మక సమరంగా మారడంతో ఇక్కడ ఫలితం ఎలా ఉండబోతుందోనన్న ఆసక్తి వ్యక్తమవుతోంది. ఆమంచి రాజకీయ భవిష్యత్ కు ఈ ఎన్నికలు చాలా కీలకం.

# ఖైరతాబాద్ లిట్మస్ టెస్ట్

**హైదరాబాద్, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**

రాజకీయం ఎపుడూ ఒకేలా ఉండదు. అది మారుతూ ఉంటుంది. ప్రజాభిప్రాయం నిరంతరం గతులు మార్చుకుంటుంది. 2023లో కేసీఆర్ ఓడిపోగానే ఆయన పని అయిపోయింది అని అన్న వారు ఉన్నారు. 2024 లో లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి ఒక్క పార్లమెంట్ సీటు కూడా రాలేదు, ఆ తరువాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రెండు ఎమ్మెల్యే సీట్లకు జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ కి చేదు అనుభవాలు ఎదురయ్యాయి. కానీ అది నిజం కాదని తాజాగా ఖైరతాబాద్ లో ఒక ప్రముఖ సర్వే సంస్థ ఆర్ఆర్ నిర్వహించిన దాంట్లో తేలింది. ఇందులో విశ్లేషణలు చూస్తే కనుక బీఆర్ఎస్ దే మరోసారి తెలంగాణాలో అధికారం అన్నది తేలుతోంది. లిట్మస్ టెస్ట్ గా రేపు జరగబోయే ఖైరతాబాద్ ఉప ఎన్నికల ఫలితం ఉండబోతోంది అని ఈ సర్వే స్పష్టం చేసింది. తరువాత సీఎం ఆయనే : ఖైరతాబాద్ ఉప ఎన్నికల గురించి జనాభిప్రాయాన్ని ఆర్ ఆర్ సర్వే చాలా లోతుల్లోకి వెళ్ళి రాబట్టింది. దానిలో కేసీఆర్ పాలన గురించి జనాలను ప్రశ్నించినపుడు అత్యధిక శాతం ఆయన హయాంలో బాగుంది అని చెప్పారు. అంతే కాదు 2028 లో జరిగే ఎన్నికల్లో సీఎం ఎవరు అంటే కేసీఆర్ అని ఏకంగా 53.84 శాతం మంది ఓటేశారు. ఇక ప్రస్తుతం సీఎం గా ఉన్న రేవంత్ రెడ్డికి 20.87 శాతం మద్దతు తెలిపితే బీజేపీ ఫైర్ బ్రాండ్, కేంద్ర మంత్రి బండి సంజయ్ తదుపరి సీఎం అంటూ కేవలం 14.30 మంది చెప్పారు. మరో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డికి 4.39 శాతం లభించింది. ఈ సర్వే ప్రకారం చూస్తే కనుక అందరి కంటే చాలా దూరంలోనే కేసీఆర్ నిలిచి తెలంగాణా ప్రజల అభిమానం అందుకున్నారు అని అర్థం అవుతోంది. అంతే కాదు కేసీఆర్ పరిపాలన ఉత్తమంగా ఉందని, అభివృద్ధి సంక్షేమం ఆయన హయాంలోనే బాగా జరిగాయని ఖైరతాబాద్ జనాలు బల్ల గుద్ది మరీ చెప్పారు. ఆర్ఆర్ సర్వే ప్రకారం చూస్తే రెండు సార్లు సీఎం గా చేసిన కేసీఆర్ కి మద్దతుగా 57.14 శాతం మంది నిలిచారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి రెండున్నరేళ్ళ పాలన బాగుందని 21.97 శాతం మంది మాత్రమే మద్దతు ఇవ్వడం విశేషం. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తాము చెప్పుకుంటున్నట్లుగా తెలంగాణాలో అభివృద్ధి సంక్షేమం పట్ల జనం అంత సంతృప్తిగా లేరు అన్నది రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఒక కీలక నియోజకవర్గం. రాజకీయంగా చైతన్యవంతమైన ఖైరతాబాద్ లో ఓటర్ల మనోభావాలు తెలియచేశాయని అంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కంటే ఎన్నికల హామీల అమలుతో సక్రమంగా పనిచేసింది అని ఆర్ఆర్ సర్వే ప్రకారం జనాలు కితాబు ఇస్తున్నారు. బీఆర్ ఎస్ సర్కార్ ఇచ్చిన మాట మేరకు హామీలు నెరవేర్చింది అని 54.94 శాతం మంది చెబుతూ జై కొట్టారు. అదే కాంగ్రెస్ ఎన్నికల హామీల విషయంలో అంత కచ్చితంగా అమలు చేయడం లేదన్న భావనలో జనాలు ఉన్నారనడానికి ఆ పార్టీకి 19.78 శాతం ప్రజల మద్దతు దక్కడం ఒక ఉదాహరణగా చూడాలని అంటున్నారు. లిట్మస్ టెస్ట్ అంటే అన్నంలో ఒక మెతుకుని పట్టడం లాంటిది. ఖైరతాబాద్ లో ఉప ఎన్నికలు జరగలేదు. జనం మూడ్ ఇదీ అని ఆర్ఆర్ సర్వే తన నివేదిక బయటపెట్టింది. దాని ప్రకారం చూస్తే అక్కడ ఉప ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ అభ్యర్థి గెలుస్తారు అని 36.89 శాతం ఓటు షేర్ దక్కుతుందని ఈ సర్వే వెల్లడిస్తోంది. అదే కాంగ్రెస్ కి 34.78 శాతం ఓటు షేర్ దక్కి రెండో ప్లేస్ లో ఉంటుందని తేటతెల్లం చేసింది. ఇవన్నీ పక్కన పెడితే గత రెండున్నరేళ్ల బట్టి కేసీఆర్ అయితే జనంలో లేరు, ఆయన పెద్దగా సభలు సమావేశాలు కూడా నిర్వహించలేదు. కానీ ఆయన తదుపరి సీఎం అని జనాలు అంటున్నారు. అలాగే బీఆర్ ఎస్ హామీలు బాగా నెరవేర్చింది అని సమర్థిస్తున్నారు. సరికొత్త రాజకీయ సరళిగా : బీఆర్ఎస్ పాలన బెస్ట్ అని ప్రశంసిస్తున్నారు. మరి ఎన్నికల ముందు కనుక కేసీఆర్ జనంలోకి వచ్చి ప్రచారం చేస్తే ఇంకా ఈ సానుకూలత పెరుగుతుందని అంటున్నారు. ఏది ఏమైనా ఆర్ ఆర్ సర్వే అయితే జనం నాడిని పట్టుకుంది అని అంటున్నారు. అధికార పార్టీలకు యాంటీ ఇంకెంబెన్సీ అన్నది పెరగడం ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా ఒక సరికొత్త రాజకీయ సరళిగా ఉంది. ఒక అయిదేళ్లకు మాత్రమే ప్రభుత్వాన్ని జనాలు ఎన్నుకుంటున్నారు. రెండోసారి చాన్స్ ఇచ్చేందుకు ఇష్టపడడం లేదు, అది తమిళనాడులో ఇటీవల ఎన్నికల్లో వెల్లడైంది. ఏపీలో వరుస మూడు ఎన్నికల్లో అలాగే జరిగింది. రేపటి ఎన్నికల్లో తెలంగాణాలో అదే జరుగుతుందా అంటే ఆర్ఆర్ సర్వే ప్రకారం చూస్తే అవును అన్న మాట వస్తోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మకంగా మారిన ఎమ్మెల్సీ పోరు

**హైదరాబాద్, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**

తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కసరత్తును ముమ్మరం చేసింది. అభ్యర్థుల ప్రకటన తర్వాత ఇప్పుడు ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయి సమన్వయంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా 77 మంది సమన్వయకర్తలను నియమించింది. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు బాధ్యతలను అప్పగించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం.. ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేసింది. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానం నుంచి సామ రామ్మోహన్ రెడ్డి, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానం నుంచి రామరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కాంగ్రెస్ బరిలోకి దింపుతోంది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఓటర్ల జాబితాలో అర్హులైన పట్టభద్రుల పేర్ల నమోదుపై ప్రధానంగా దృష్టి సారించింది. పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని నాయకత్వం సూచించింది. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఎన్నికల సన్నద్ధతను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి 43 మందిని, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గానికి 34 మందిని సమన్వయకర్తలుగా నియమించింది. ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వారికి బాధ్యతలు అప్పగించగా, ఇతర ప్రాంతాల్లో ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలకు బాధ్యతలు కేటాయించారు. కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతి రెడ్డికి అప్పగించడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. నియోజకవర్గాల వారీగా నేతలంతా సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పీసీసీ నాయకత్వం స్పష్టం చేసింది. మరోవైపు, ఢిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. రెండు స్థానాల్లోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం, పీసీసీ అధ్యక్షుడు నేతలకు సూచించినట్లు సమాచారం. ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికల్లో ఓటర్ల జాబితా కీలకంగా మారనుంది. తెలంగాణలోని రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాను కొత్తగా సిద్ధం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటికే పాత జాబితాలో పేర్లు ఉన్నవారు కూడా కొత్త జాబితాలో చోటు కోసం మళ్లీ దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. 2026 నవంబర్ 6 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితా, డిసెంబర్ 30న తుది జాబితా ప్రకటించనున్నారు. ప్రస్తుత సభ్యుల పదవీకాలం 2027 మార్చిలో ముగియనున్న నేపథ్యంలో, వచ్చే ఏడాది మార్చిలో ద్వైవార్షిక ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. అయితే, పోలింగ్ తేదీలను ఎన్నికల సంఘం విడిగా ప్రకటించాల్సి ఉంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు ఈ రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు రాజకీయంగా కీలకంగా మారాయి. అభ్యర్థుల ఎంపిక నుంచి సమన్వయకర్తల నియామకం వరకు వేగంగా అడుగులు వేస్తున్న పార్టీ.. ఇప్పుడు పట్టభద్రుల మద్దతును కూడగట్టడంపై దృష్టి సారించింది. ఓటర్ల నమోదు ప్రక్రియను ఎంత సమర్థంగా నిర్వహిస్తారు? క్షేత్రస్థాయిలో నేతలంతా ఎంత సమన్వయంతో పనిచేస్తారు? అన్న అంశాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# తెలంగాణ కరెంట్ సంక్షోభం

**హైదరాబాద్, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలకు పరిష్కారాల కంటే కారణాలను వెదకడానికే ప్రయత్నిస్తోంది. అప్రకటిత విద్యుత్ కోతలు, విద్యుత్ సరఫరాలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలపై అధికార కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ చీఫ్ ఇంజనీర్‌ను సస్పెండ్ చేయడం, ప్లాంట్‌లో ఉత్పత్తి నిరంతర పర్యవేక్షణ కోసం ఏకంగా ఐదుగురు ఐఏఎస్ అధికారులను డిప్యూట్ చేయడం వంటివి సమస్య పరిష్కారానికి కాకుండా.. ఓ నరేషన్ కోసం అన్నట్లు ఉన్నాదన్న అభిప్రాయం వినిపిస్తోంది.అసలు సమస్యకు అధికారులను మాత్రమే బాధ్యులను చేస్తూ ప్రభుత్వం తప్పుకునే ప్రయత్నం చేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సస్పెండ్ అయిన అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించారని చెబుతున్న పాలకులు, సదరు అధికారికి గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు ఉంటే అసలు అంత కీలకమైన స్థానంలో ఎందుకు కొనసాగించారనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే విద్యుత్ రంగంలో తలెత్తుతున్న ప్రతి సమస్యకూ అధికారుల నిర్లక్ష్యం , గత ప్రభుత్వ సానుభూతిపరుల కుట్ర ఉందనే ప్రకటనలు చేస్తూ వస్తోంది. మొదట్లో నమోదైన అప్రకటిత విద్యుత్ కోతల సమయంలోనూ కొందరు సిబ్బంది కావాలనే కోతలు విధిస్తున్నారనే ఆరోపణలు చేశారు. ఒకవేళ క్షేత్రస్థాయి వ్యవస్థలో అటువంటి అనుమానాలు నిజంగానే ఉంటే, మూడేళ్ల కాలంలో పాలనా వ్యవస్థపై పట్టు సాధించడంలో, తమ మాట వినేలా యంత్రాంగాన్ని సమాయత్తం చేయడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.విద్యుత్ సంక్షోభం , ప్లాంట్లలో ఉత్పత్తి మందగమనానికి కేవలం ఒక్క అధికారిని సస్పెండ్ చేసి, ఐఏఎస్ అధికారులను పర్యవేక్షణకు పంపితే సమస్య శాశ్వతంగా పరిష్కారం కాదని రంగానికి చెందిన నిపుణులు విశ్లేషిస్తున్నారు. బొగ్గు సరఫరా వ్యవస్థ, భోపాల్ హెవీ ఎలక్ట్రికల్స్ పనుల పురోగతి, మెయింటెనెన్స్ సమస్యలు , బొగ్గు బంకర్లలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలు వంటి అనేక కార్యాచరణ సవాళ్లను సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమై, చివరకు నిందను అధికారులపై నెట్టేయడం సమర్థనీయం కాదని విమర్శకులు మండిపడుతున్నారు. సమర్థులైన అధికారులను సరైన స్థానాల్లో నియమించుకోలేకపోవడం , పాలనాపరమైన పర్యవేక్షణ కొరవడటం ప్రభుత్వ నిర్వహణా లోపమే తప్ప వేరొకటి కాదనే వాదన బలంగా వినిపిస్తోంది.రాజకీయ ఆరోపణలు, సస్పెన్షన్ల చర్యలు కేవలం కారణాలు అవుతాయి కానీ.. పరిష్కారం కాదు. విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్పత్తిని పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రతి లోపానికీ అధికారులను లేదా ప్రతిపక్షాలను బాధ్యులను చేస్తూ పోతే, అది ప్రభుత్వ ప్లానింగ్ లోపాలను కప్పిపుచ్చే ప్రయత్నంగానే ప్రజలు భావిస్తారు. ప్రజలు వాతావరణ పరిస్థితుల్ని .. ఎల్‌నినోను అంచనా వేసి పాపం ప్రభుత్వం అనుకోరు. ఎందుకంటే వారికి కష్టం వస్తే ప్రభుత్వాన్నే మొదట తిట్టుకుంటారు.

# రియల్ ఎస్టేట్ కీలక సంస్కరణల

## డిజిటల్ సిగ్నేచర్ పాలసీ !

**హైదరాబాద్, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**

రియల్ ఎస్టేట్ రంగంలో కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడటంతో పాటు పారదర్శకతను పెంచేందుకు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ బోర్డులు కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టాయి. పలు రాష్ట్రాల రేరా అధికారులు క్వార్టర్లీ ప్రోగ్రెస్ రిపోర్టులు , ప్రాజెక్ట్ కంప్లీషన్ సర్టిఫికేట్ల దాఖలులో ఆర్కిటెక్ట్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ,చార్టర్డ్ అకౌంటెంట్ ల త్రిసభ్య డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్ వ్యవస్థను తప్పనిసరి చేశాయి. ఈ నూతన విధానం ద్వారా నకిలీ నివేదికలు, అసంపూర్తి సమాచారానికి చెక్ పడనుంది.ఇప్పటివరకు అనేక ప్రాజెక్టుల్లో నిర్మాణాలు ఆలస్యమైనప్పటికీ, కాగితాలపై లేదా పిడిఎఫ్ పత్రాల్లో తప్పుడు పురోగతి నివేదికలను అప్‌లోడ్ చేస్తూ బిల్డర్లు కొనుగోలుదారులను, రేరా వ్యవస్థను మభ్యపెడుతున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిని తీవ్రంగా పరిగణించిన రేరా మండళ్లు.. ఇకపై ప్రతి మూడు నెలలకొకసారి సమర్పించే పురోగతి నివేదికల్లో ముగ్గురు నిపుణుల క్లాస్–3 డిజిటల్ సంతకాలు ఉంటేనే సిస్టమ్ ఆమోదించేలా పోర్టల్స్‌ను నవీకరించాయి. దీనివల్ల ఆర్థిక లెక్కలు, భౌతిక నిర్మాణాల పురోగతి మధ్య వ్యత్యాసాలు ఉండటానికి వీల్లేకుండా పక్కాగా నమోదవుతాయి.ఈ కొత్త నిబంధనతో ప్రాజెక్టుల జాప్యానికి అడ్డుకట్ట పడటంతో పాటు రియల్ ఎస్టేట్ బిల్డర్లపై జవాబుదారీతనం గణనీయంగా పెరుగుతుంది. నిర్మాణాల పురోగతిని, ఎస్క్రో ఖాతా నిధుల వినియోగాన్ని తప్పుగా ధృవీకరిస్తే సదరు ఆర్కిటెక్ట్, ఇంజనీర్ లేదా చార్టర్డ్ అకౌంటెంట్లు కూడా చట్టపరంగా, వృత్తిపరంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. తప్పుడు సర్టిఫికేషన్లు ఇస్తే సంబంధిత ప్రొఫెషనల్ కౌన్సిళ్లకు ఫిర్యాదు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుండటంతో నిపుణులు కూడా నిష్పక్షపాతంగా, పక్కా ఆధారాలతో నివేదికలు అందించడానికి మొగ్గుచూపుతారు.ఈ డిజిటల్ సిగ్నేచర్ విధానం వల్ల గృహ కొనుగోలుదారులకు తమ ప్రాజెక్ట్ ప్రస్తుత స్థితిపై అత్యంత ఖచ్చితమైన సమాచారం లభిస్తుంది. డెవలపర్లు కస్టమర్ల నుంచి వసూలు చేసిన నిధులను వేరే ప్రాజెక్టులకు మళ్లించకుండా అరికట్టడానికి, సమయానికి ప్లాట్లు, ఫ్లాట్లను హ్యాండోవర్ చేయడానికి ఈ సంస్కరణ ఎంతగానో దోహదపడుతుందని ఆర్థిక, నిర్మాణ రంగ నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మొదటి జీతం చేతికి రాగానే భవిష్యత్ అవసరాల పేరుతో పొదుపు మంత్రం జపిస్తూ.. మారుమూల ప్లాట్లకు జీతంలో 60 నుంచి 70 శాతం ఈఎంఐ లుగా చెల్లించే ధోరణి గత ఇరవై ఏళు ్లగా నిరాటంకంగా సాగుతోంది.దేశంలోని ఇతర రాష్ట్రాల యువతతో పోల్చి చూస్తే.. తెలుగువారి జీవనశైలి ప్రాధాన్యతల్లో విస్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తుంది. ప్రయాణాలు, పర్యాటకం, వైవిధ్యమైన ఆహార అనుభవాలు, మానసిక ఉల్లాసాన్నిచ్చే లైఫ్‌స్టైల్‌పై ఖర్చు చేయడంలో సగటు తెలుగు ఐటీ ఉద్యోగి ఎప్పుడూ ఒకటికి పదిసార్లు ఆలోచిస్తూ వెనుకడుగు వేస్తాడు. కార్యాలయానికి సమీపంలో ఉండే ఆహ్లాదకరమైన గేటెడ్ కమ్యూనిటీలో అద్దెకు ఉంటూ ప్రశాంతంగా జీవించడం కంటే.. కాస్త అసౌకర్యమైన, దూరపు ప్రాంతాల్లో తక్కువ అద్దెకు ఉండి మిగిల్చిన సొమ్ముతో మరో ఫ్లాట్ లేదా ప్లాట్ కొనాలనే ఆరాటమే ఎక్కువ.పెళ్లి సంబంధాల వేళ అబ్బాయి కెరీర్ గ్రోత్, వ్యక్తిత్వం కంటే హైదరాబాద్‌లో ఎన్ని ప్లాట్లు ఉన్నాయి? సొంత ఫ్లాట్ ఉందా? అనే పాయింట్లే ప్రామాణికంగా మారుతున్నాయి. వివాహానికి ముందు మొదలయ్యే ఈ ఆస్తి వేట.. పెళ్లయిన తర్వాత కూడా ఆగడం లేదు; ఒక ఫ్లాట్ కొంటే ఇంకో ప్లాట్ కొనాలని, అది అయిపోగానే విల్లా కోసం అప్పు చేయాలంటూ కుటుంబాలు, బంధువుల సర్కిల్స్ పరోక్షంగా ఒక రేసును సృష్టిస్తున్నాయి. పక్కవాడితో పోల్చుకుంటూ సమాజంలో హోదా ను నిరూపించుకోవడానికి చేస్తున్న ఈ ఆరాటం ఉద్యోగులను ఆర్థిక సంకెళ్లలో బంధించి, కనీస స్వేచ్ఛ లేకుండా చేస్తోంది.ఇలా సంపాదించిన ఆస్తులు ఎవరి కోసం, దేనికోసం అనే ఆలోచన ఉండటం లేదు. తమ ప్రైమ్ లైఫ్‌ను, ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను బ్యాంకు రుణాల వడ్డీలు కట్టడానికే ధారపోస్తోంది. మున్ముందు తరాల భవిష్యత్తును భద్రపరుస్తున్నామని అనుకుంటున్నారు. సంపద అంటే కేవలం స్థిరాస్తుల లెక్కలు మాత్రమే కాదని, ఆనందంగా బతికే జీవితం, ఆరోగ్యకరమైన సంబంధాలు, అనుభవాలు కూడా అసలైన సంపదలేనని గుర్తించాల్సిన అవసరం కనిపిస్తోంది.

# బ్రెయిన్ డ్రెయిన్ రివర్స్

డొనాల్డ్ ట్రంప్ దెబ్బకు భారత్ టెక్నాలజీ నిపుణులను మళ్లీ స్వదేశం వైపు అడుగులు వేస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం.. 2026 మొదటి తొమ్మిది నెలల్లోనే సుమారు 12,700 మంది వైట్-కాలర్ టెక్ నిపుణులు అమెరికా నుంచి భారతదేశానికి తిరిగొచ్చారు. గత కొన్ని ఏళ్లుగా పెరుగుతున్న ఈ ధోరణి పెరుగుతోంది. 2023లో 7,200, 2024లో 9,800, 2025లో 15,100 తిరిగి రాగా ఈ ఏడాది ఆల్-టైమ్ రికార్డు నమోదు చేసే దిశగా పయనిస్తోంది. స్వదేశానికి తిరిగొస్తున్న వారిలో అధికులు హైదరాబాద్, బెంగళూరు, పూణే, గుర్గావ్ వంటి ప్రధాన టెక్ నగరాల్లో ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నారు.ఈ భారీ రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్‌కు కారణం హెచ్-1బి వీసా నిబంధనల్లో పెరిగిన అనిశ్చితి, గ్రీన్ కార్డ్ కోసం దశాబ్దాల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు , అమెరికా ప్రధాన కంపెనీల్లో సాగుతున్న నిరంతర లేఆఫ్‌లు కారణమని చెబుతున్నారు. వర్క్ వీసాలు పునరుద్ధరణ కాకపోవడం , ఉద్యోగం పోయిన 60 రోజుల్లోగా కొత్త ఉద్యోగం లభించకపోవడంతో ఎంతోమంది అనివార్యంగా స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీనికి తోడు, అమెరికాలో పెరిగిన జీవన వ్యయం, పిల్లల భవిష్యత్తు, కుటుంబ అవసరాలు కూడా ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి.భారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు , బహుళజాతి ఐటీ కంపెనీలు అమెరికా అనుభవం ఉన్న నిపుణులను ఆహ్వానిస్తున్నప్పటికీ, ఇక్కడి మార్కెట్ వారికి కొత్త సవాళ్లను విసురుతోంది. స్వదేశానికి వచ్చిన టెక్నీషియన్లు అమెరికాలో పొందిన జీతాలతో పోలిస్తే దాదాపు 65% నుంచి 75% వరకు తక్కువ వేతనాన్ని అంగీకరించాల్సి వస్తోంది. అంతేకాకుండా, ఇప్పటికే దేశీయంగా అందుబాటులో ఉన్న అనుభవజ్ఞులైన స్థానిక టెక్ నిపుణులతో వీరు తీవ్ర పోటీని ఎదుర్కోవాల్సి వస్తోంది.ఏది ఏమైనప్పటికీ, ఈ రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ భారత ఐటీ , స్టార్టప్ రంగానికి సరికొత్త శక్తినందిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. గ్లోబల్ ప్రాజెక్టులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్లౌడ్ టెక్నాలజీల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న నిపుణులు స్వదేశానికి రావడం వల్ల భారతీయ కంపెనీలకు మేధో సంపత్తి, అంతర్జాతీయ అనుభవం లభిస్తాయి. భారత్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే దిశగా ఈ పరిణామం కీలకమైన మలుపుగా మారనుంప్రపంచ టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో ఆందోళన కలిగిస్తున్నాయి. కంపెనీ ఏఐ విభాగం చీఫ్ ముస్తఫా సులేమాన్ ప్రకారం రాబోయే 12 నుంచి 18 నెలల్లో అనేక వైట్ కాలర్ ఉద్యోగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పూర్తిగా ఆటోమేట్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇప్పటివరకు అధిక నైపుణ్యం అవసరమయ్యే కార్యాలయ పనులు, భవిష్యత్తులో నేరుగా ఏఐ వ్యవస్థల ద్వారా నిర్వహించబడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా న్యాయపరమైన సేవలు, అకౌంటింగ్, మార్కెటింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి వంటి రంగాలు భారీ మార్పులను ఎదుర్కొనే అవకాశముందని టెక్ నిపుణులు చెబుతున్నారు.సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యంత్రాల సమస్య పరిష్కార సామర్థ్యం, కోడింగ్ వేగం, డేటా విశ్లేషణ కచ్చితత్వం మానవుల స్థాయిని దాటుతున్నాయని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం అనేక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు తమ కోడ్‌లో గణనీయమైన భాగాన్ని ఏఐ సహాయంతోనే రూపొందిస్తున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. బిజినెస్ ఇన్‌సైడర్ కథనం ప్రకారం ఏఐ వినియోగం చిన్న పనులకే పరిమితం కాకుండా, సంక్లిష్టమైన కార్పొరేట్ ప్రక్రియలను కూడా నిర్వహించే దిశగా వేగంగా విస్తరిస్తోంది. భవిష్యత్తులో కంపెనీల్లో ఏఐ ఏజెంట్లు అనే స్వతంత్ర వ్యవస్థలు ప్రవేశించి, మానవ జోక్యం లేకుండానే పనులను పర్యవేక్షించడం, విశ్లేషించడం, వ్యాపార నిర్ణయాలు తీసుకోవడం వంటి బాధ్యతలను నిర్వహించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇప్పటివరకు ఏఐ అనేది ఉద్యోగులను సాయపడే ఒక సాధనంగా మాత్రమే భావించబడింది. అయితే ఇప్పుడు అది నేరుగా మానవ ఉద్యోగాల స్థానాన్ని భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తోందనే అభిప్రాయం బలపడుతోంది. ముఖ్యంగా కంప్యూటర్ ఆధారిత పనులు చేసే ఉద్యోగులపై దీని ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక ఏఐ రంగంలో ఆధిపత్యం కోసం మైక్రోసాఫ్ట్ భారీ వ్యూహాలతో ముందుకు సాగుతోంది. సంస్థ తన సొంత ఫౌండేషన్ ఏఐ మోడళ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఒక ఏఐ వ్యవస్థను రూపొందించడం, ప్రస్తుతం బ్లాగ్ రాయడం లేదా పాడ్‌కాస్ట్ రూపొందించడం ఎంత సులభమో అంత సులభంగా మారవచ్చని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. టెక్నాలజీ విప్లవం వేగంగా జరుగుతున్న ఈ సమయంలో, ఉద్యోగ రంగం కూడా పెద్ద మార్పులకు సిద్ధమవుతోంది. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం, ఏఐతో కలిసి పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం భవిష్యత్తులో ఉద్యోగ భద్రతకు కీలకమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.దేశంలో వైట్ కాలర్ ఉద్యోగుల నియామకాలు పెరిగాయి. గత ఆగస్టు నెలలో బలమైన వృద్ధిని నమోదు చేసినట్లు ప్రముఖ జాబ్స్ పోర్టల్ నౌకరీ.కామ్ నివేదిక వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన అంటే గతేడాది ఆగస్టు నెలతో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టులో 14 శాతం నియామకాలు పెరిగినట్లు రిపోర్ట్ తెలిపింది. గతేడాది ఆగస్టులో జాబ్ స్పీక్ సూచీ 2664గా ఉండగా అది ఈ ఆగస్టు నాటికి 3028కి పెరిగినట్లు వెల్లడించింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో నియామకాలు జోరు అందుకున్నాయని తెలిపింది.తమ ప్లాట్ ఫామ్‌లో ఉద్యోగ సెర్చ్ ఆధారంగా నెలవారీ రిపోర్టును నౌకరీ డాట్ కామ్ రూపొందించింది. ఆటో రంగంలో రికార్డ్ స్థాయిలో 19 శాతం వరకు వైట్ కాలర్ ఉద్యోగ నియామకాలు జరిగినట్లు తెలిపింది. ఆ తర్వాత హెల్త్ కేర్ రంగంలో 16 శాతం, రిటైల్ రంగంలో 15 శాతం, ఇన్సూరెన్స్ రంగంలో 12 శాతం, ఐటీ రంగాల్లో 11 శాతం మేర నియామకాలు జరిగాయని తెలిపింది. సాఫ్ట్‌వేర్ రంగం పుంజుకోవడం, నాన్- ఐటీ రంగాలు విస్తరించడమే ఉద్యోగ నియామకాలు పెరిగేందుకు కారణమని నౌకరీ నివేదిక పేర్కొంది.



# మెట్రోకు ఆరు నెలల్లో రూ.405 కోట్ల లోటు

**హైదరాబాద్, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**



హైదరాబాద్ మెట్రోరైలు ఆర్థిక కష్టాలు కొనసాగుతున్నాయి. మెట్రో మొదటి దశ ప్రాజెక్టును ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ స్వాధీన ప్రక్రియలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. మరోవైపు మెట్రో ఆదాయం కొంత పెరిగినా.. ఖర్చులు అంతకంటే ఎక్కువగా ఉండటంతో నష్టాలు మరింత విస్తరిస్తున్నాయి. 2026 సెప్టెంబరు 30తో ముగిసిన ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రోరైలు రూ.405.86 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ.380.46 కోట్ల నష్టం నమోదైంది. అంటే ఏడాది వ్యవధిలో అర్థ వార్షిక నష్టాలు రూ.25.40 కోట్లు పెరిగాయి. మెట్రో నిర్వహణను ప్రభుత్వం చేపట్టాలన్న ప్రతిపాదనకు ఆర్థికపరమైన అంశాలు కీలకంగా మారుతున్నాయి.ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు ఆరు నెలల్లో మెట్రోరైలు కార్యకలాపాలు, ఇతర ఆదాయ మార్గాల ద్వారా మొత్తం రూ.524.78 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది ఇదే కాలంలో వచ్చిన రూ.497.54 కోట్లతో పోలిస్తే ఆదాయం రూ.27.24 కోట్లు పెరిగింది. ప్రయాణికుల రవాణా, ఇతర కార్యకలాపాల ద్వారా ఆదాయం పెరిగినప్పటికీ, పెరుగుతున్న నిర్వహణ వ్యయాలను అధిగమించడానికి అది సరిపోవడం లేదు. ఇదే సమయంలో మెట్రో నిర్వహణ ఖర్చులు, ఉద్యోగుల జీతభత్యాలు, పరిపాలనా వ్యయాలు, నిర్మాణ సంబంధిత ఖర్చులు, రుణాలపై వడ్డీలు, తరుగుదల కలిపి ప్రస్తుత అర్థ సంవత్సరంలో రూ.930.64 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో ఈ వ్యయాలు రూ.878 కోట్లుగా ఉన్నాయి. దీంతో ఆదాయం, వ్యయాల మధ్య అంతరం మరింత పెరిగింది.మెట్రోరైలు ఆర్థిక పరిస్థితిపై రుణాల వడ్డీ భారం తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లోనే ఫైనాన్స్ ఖర్చులు రూ.522.61 కోట్లకు చేరాయి. మరోవైపు మెట్రో రైళ్ల నిర్వహణకు సంబంధించిన ఖర్చులు రూ.222.88 కోట్లుగా నమోదయ్యాయి. మెట్రోకు వస్తున్న ఆదాయంలో గణనీయమైన భాగం రుణాల వడ్డీల చెల్లింపులకే వెచ్చించాల్సి వస్తోంది. దీంతో నిర్వహణ ఆదాయం పెరిగినా మొత్తం ఆర్థిక ఫలితాల్లో మెరుగుదల కనిపించడం లేదు.మెట్రో మొదటి దశ ప్రాజెక్టు కోసం తీసుకున్న రుణాలపై ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో సగటున 7 నుంచి 8 శాతం వరకు వడ్డీ చెల్లిస్తోంది. ఈ ప్రాజెక్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియలో భాగంగా రుణాలను రీషెడ్యూల్ చేసి వడ్డీ భారాన్ని తగ్గించాలనేది ప్రభుత్వ వ్యూహంగా ఉంది. వడ్డీ రేటును 3.5 నుంచి 4 శాతం లోపునకు తగ్గించగలిగితే మెట్రో ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని భావిస్తున్నారు. ఇందుకోసం తక్కువ వడ్డీ రేట్లకు రుణాలను పునర్వ్యవస్థీకరించేందుకు ముందుకొచ్చే బ్యాంకుల అన్వేషణ బాధ్యతను ఎస్‌బీఐ క్యాప్స్‌కు అప్పగించారు.ప్రస్తుత అర్థ వార్షిక గణాంకాల ప్రకారం మెట్రోపై రుణాల వడ్డీ భారం రోజుకు సగటున సుమారు రూ.2.85 కోట్లుగా ఉంటోంది. ఈ భారాన్ని తగ్గించడంతో పాటు ఆదాయ మార్గాలను పెంచడం, నిర్వహణ వ్యయాలను సమర్థంగా నియంత్రించడం ద్వారా మాత్రమే మెట్రో ఆర్థిక పరిస్థితిలో గణనీయమైన మార్పు సాధ్యమవుతుంది. ప్రభుత్వం స్వాధీన ప్రక్రియను ఎప్పుడు పూర్తి చేస్తుంది, రుణాల పునర్వ్యవస్థీకరణకు ఏ మేరకు అనుకూల నిబంధనలు లభిస్తాయన్న అంశాలపై మెట్రో భవిష్యత్తు ఆధారపడి ఉంది.

# రాత్రికి రాత్రే పార్టీ మార్పు.. వైసీపీ కండువా!

**పెనుకొండ, అక్టోబర్ 19 (జై భీమ్ న్యూస్) :**

రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం.. పదవి కోసం పార్టీలు మారడం, రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోవడం సర్వసాధారణం. తాజాగా శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో చోటుచేసుకున్న పరిణామం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. నిన్నటి వరకు తెలుగుదేశం పార్టీలో కొనసాగిన ఓ నాయకుడు.. టికెట్ దక్కకపోవడంతో పార్టీ మారి, ఏకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బరిలోకి దిగడం చర్చనీయాంశంగా మారింది.పెనుకొండకు చెందిన బోయ శ్రీనివాసులు అలియాస్ జంపు శ్రీను గతంలో సర్పంచ్‌గా పనిచేశారు. సుమారు మూడు దశాబ్దాలుగా టీడీపీలో కొనసాగుతున్న ఆయన.. పెనుకొండ మున్సిపల్ చైర్మన్ పదవిని ఆశించినట్లు సమాచారం. ఈ క్రమంలో పార్టీ తరఫున టికెట్ కోసం ప్రయత్నాలు చేసినప్పటికీ, చివరకు ఆయనకు నిరాశ ఎదురైంది.పెనుకొండ మున్సిపల్ చైర్మన్ టీడీపీ అభ్యర్థిగా త్రివేంద్రమూర్తి పేరును ప్రకటించడంతో జంపు శ్రీను అసంతృప్తికి గురయ్యారు. పార్టీలో ఇన్నేళ్లుగా కొనసాగినా తగిన గుర్తింపు, గౌరవం లభించలేదనే భావనతో ఆయన పార్టీ మారాలని నిర్ణయించుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.టీడీపీలో చైర్మన్ టికెట్ దక్కకపోవడంతో జంపు శ్రీను వైసీపీ నేతలతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అనంతరం మాజీ మంత్రి ఉషశ్రీ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీ మారడమే కాకుండా, పెనుకొండ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కూడా ఆయన తెరపైకి రావడం స్థానిక రాజకీయాల్లో అనూహ్య పరిణామంగా మారింది. నిన్నటి వరకు టీడీపీలో చైర్మన్ టికెట్ కోసం ప్రయత్నించిన నాయకుడు.. నేడు అదే పదవి కోసం వైసీపీ తరఫున పోటీకి సిద్ధమవడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.జంపు శ్రీను పార్టీ మార్పుతో పెనుకొండ మున్సిపల్ చైర్మన్ పోటీ మరింత ఆసక్తికరంగా మారింది. టికెట్ కేటాయింపులు, వ్యక్తిగత రాజకీయ ఆశయాలు, పార్టీ నాయకత్వ నిర్ణయాలు స్థానిక రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయనే చర్చ మొదలైంది. అయితే, ఈ పరిణామం ఎన్నికల ఫలితాలపై ఎంతవరకు ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. నిన్న ఒక పార్టీ నాయకుడు.. నేడు మరో పార్టీ చైర్మన్ అభ్యర్థి! పెనుకొండలో చోటుచేసుకున్న ఈ రాజకీయ మలుపు మరోసారి రాజకీయాల్లో ఏదైనా సాధ్యమేనని చాటుతోంది.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా



# గర్భిణులు కాఫీ తాగొచ్చా?

గర్భధారణ సమయంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాబోయే తల్లులలో తరచుగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే కాఫీ తాగడం మంచిదేనా అని. ముఖ్యంగా కెఫీన్ కంటెంట్ కారణంగా వారి శిశువు మెదడు అభివృద్ధికి సురక్షితమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల పిండంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? కాఫీ అనేది కెఫిన్ ప్రసిద్ధ మూలం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మితమైన మొత్తంలో కెఫిన్ చాలా మందికి సురక్షితంగా పరిగణిస్తుంటారు. గర్భధారణ సమయంలో తల్లి ఏది తిన్నా అది కడుపులో పెరుగుతున్న బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని చెబుతున్నారు వైద్యులు. గర్భిణీ స్త్రీలు కెఫిన్ చాలా నెమ్మదిగా జీర్ణం కావడమే దీనికి కారణం. రక్తప్రవాహంలో ఎక్కువసేపు ఉంటుంది. కెఫీన్‌ను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేనందున బిడ్డపై ప్రభావం చూపుతుందంటున్నారు. కెఫీన్ వినియోగం పిండం మెదడు అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుంది? గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఇది భవిష్యత్ పలు సమస్యలకు దారి తీసేలా ఉంటుంది. న్యూరోఫార్మకాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. చాలా కెఫిన్ మెదడు సర్క్యూట్లకు అంతరాయం కలిగిస్తుందని సూచిస్తుంది. కొన్ని అధ్యయనాలు గర్భంలో అధిక స్థాయిలో కెఫిన్‌కు గురయ్యే శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రమాదాలు ప్రధానంగా అధిక కెఫిన్ వినియోగంతో ముడిపడి ఉన్నాయని డాక్టర్ విష్ణోయ్ చెబుతున్నారు.



## ఉప్పు తినడం పూర్తిగా మానేశారా?

ఒక హెల్తీ అడల్ట్ రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అలాగని ఉప్పు పూర్తిగా మానేయకూడదు అంటున్నారు నిపుణులు. అయితే 30 రోజులు సాల్ట్ తినడం మానేస్తే ఏమవుతుందో ఇప్పుడు మనం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బరువు తగ్గుతారు : ఉప్పు తినడం ఆపేస్తే బరువు తగ్గుతారు అంటున్నారు నిపుణులు. ఒక నెల పాటు సాల్ట్ తినకపోతే శరీరం తక్కువ సోడియంకు అడ్జస్ట్ అవడం మొదలు అవుతుంది దీంతో సోడియం లెవెల్స్ డ్రాప్ అవుతాయి. ఆ పరిస్థితులకు శరీరం సర్దుకుంటుంది కూడా. సాధారణంగా సోడియం నీటి శాతాన్ని హోల్డ్ చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అది ఎక్కువ లేకపోతే నీటి శాతం తగ్గుతుంది కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. సాల్టీ ఫుడ్స్‌లో చాలా కేలరీలు ఉంటాయి. వీటికి దూరంగా ఉంటే కేలరీల ఇన్‌టెక్ తగ్గి బరువు తగ్గుతారు. ఎందుకంటే సాల్టీ ఫుడ్స్ మానేస్తే హెల్తీ ఫుడ్స్ తింటాం కాబట్టి శరీరంలోని, ముఖ్యంగా కడుపు, నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడానికి స్కోప్ ఉంటుంది. బ్లోటింగ్ వంటి సమస్యలకు గుడ్ బాయ్ చెప్పవచ్చు. అయితే, చాలా త్వరగా బరువు తగ్గితే ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తు పెట్టుకోండి.జీర్ణ సమస్యలు : ఉప్పు డైజెషన్‌కు కూడా అవసరమే. ఉప్పులోని సోడియం స్టమక్ యాసిడ్ తయారు కావడానికి అవసరం. సడన్‌గా సాల్టిఫుట్స్ మానేస్తే డైజెస్టివ్ సిస్టమ్ అడ్జస్ట్ అవదు. సాల్ట్‌కు బదులు ఫైబర్-రిచ్ ఫ్రూట్స్ వంటివి తింటే వాటిని అరిగించుకోవడానికి డైజెస్టివ్ సిస్టమ్‌కు కష్టమైపోతుంది. దీంతో కడుపు నొప్పి, ఇతర అజీర్తి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. మానసిక ఆరోగ్యం: ఉప్పును పూర్తిగా మానేస్తే బ్రెయిన్ మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు దారితీస్తుంది. సోడియం శరీరంలోని ఫ్లూయిడ్స్ మెయింటెన్ చేయడానికి అవసరం. ఇది నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా ముఖ్యం. సోడియం తక్కువైతే నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా జరగక మూడ్ పాడవుతుంది.



## ఈ కాయతో బోలెడన్నీ ప్రయోజనాలు

చేదు ఆరోగ్యానికి మంచి అని తెలిసిన కూడా చాలా మంది తినడానికి ఇష్టపెట్టుకోరు. చేదుగా ఉండే పదార్థాల జోలికి అసలు దగ్గరగా ఉండరు.చేదుగా ఉండే పదార్థాలకు కిలోమీటరు దూరంలో ఉంటారు. అయితే కూరగాయాల్లో కాకరకాయ చేదుగా ఉంటుంది. అసలు దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కాకరకాయను ఎలా వండిన కూడా చేదుగా ఉంటుంది. కనీసం ఏడాదికి కూడా ఒక్కసారి కూడా వీటిని తినరు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ కాకరకాయను వారానికి ఒకసారి అయిన తినడం వల్ల అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని డైలీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఇవే కాకుండా వ్యాధికారక ప్రమాదాల నుంచి కాపాడటంలో కాకరకాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఇవే కాకుండా ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ ప్రయోజనాలేంటో తెలియాలంటే ఆలస్యం చేయకుండా ఈ ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. కాకరకాయలో ఎక్కువగా పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. కాకరకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. చేదు అనారోగ్య వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఇందులోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మేలు చేస్తాయి. అలాగే ఈ కాకరకాయ మొక్క ఆకులను పేస్ట్ చేసి తలకు అప్లై చేస్తే చుండ్రు తగ్గుతుంది. చేదు వల్ల తలలో పేలు వంటివి ఉన్న కూడా మాయమైపోతాయి. మీకు నచ్చిన విధంగా కాకరకాయను వండి తినడం వల్ల తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు. దీనిని తినలేమని అనుకునేవారు జ్యూస్ చేసి కూడా తాగవచ్చు. దీని జ్యూస్ తాగితే కిడ్నీ సమస్యలు, మోకాలి నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఎలాంటి ఆపరేషన్, మందులు వాడకుండా కిడ్నీలోని రాళ్ల సమస్యలను తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటారు. ఎన్ని మందులు వాడిన ఈ సమస్య తగ్గదు. అలాంటి వారు కాకరకాయ ఆకలను మెత్తగా చేసి దానిని నుదిటిపై రాస్తే.. క్షణాల్లో తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు.



# మునగ స్త్రీలకు ఎంతో మేలు చేస్తుంది

మన దేశంలో మునగ ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు..? ఇది అందరికీ తెలిసిన విషయమే.. సులువుగా లభించే మునగకాయలను అందరూ ఇష్టపడతారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మునగ చెట్టు ఉంటుంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా వాటి నుంచి లభించే మునగకాయలను తింటారు. మునగ రుచి, ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలను ఆకర్షిస్తాయి. అయితే.. మునగలో ఉండే విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దగ్గు, జలుబును నివారిస్తాయి. అంతేకాదు, క్యాల్షియం , ఐరన్ మునగలో పుష్కలంగా ఉంటాయి. మగవారికి మునగతో చేసిన వంటకాలు తినాలని చెబుతుంటారు. అయితే.. ఇది మగవారికే కాకుండా.. మహిళలకు కూడా ఎంతో ప్రయోజనాలను కల్గిస్తుంది. మునగలో గర్భిణీ స్త్రీలకు అవసరమైన నియాసిన్, రిబోఫ్లావిన్ , విటమిన్ బి12 వంటి బి విటమిన్లు కూడా ఉన్నాయి. మునగాలోని యాంటీబయాటిక్ ఏజెంట్లు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే, మునగలో జింక్ ఉంటుంది, ఇది చర్మ సంరక్షణకు చాలా మంచిది. గ్లుటాతియోన్ చర్యను వేగవంతం చేసే లక్షణాలను కూడా మునగ కలిగి ఉంది. శరీరంలో మొటిమలు ఏర్పడటాన్ని తగ్గిస్తుంది. మునగ ఆకు రసం చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాలిచ్చే తల్లులు పాల సరఫరాను పెంచడానికి మునగను ఉపయోగిస్తారు. అంతే కాకుండా మురిపంలో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం, విటమిన్ సి, బి, బీటా కెరోటిన్ , అమినో యాసిడ్స్ తల్లి పాలను పెంచడంలో సహాయపడతాయి. మునగ కొవ్వు తగ్గడానికి , బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగలో ఫైబర్ , మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి. ఉసిరి ఆకులతో నీరు తాగడం వల్ల కూడా రుతు నొప్పి తగ్గుతుంది. ఉసిరికాయ ఆకులతో నీటిని మరిగించి రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది కాకుండా, మునగా యొక్క హెపాటోప్రొటెక్టివ్ ఫంక్షన్ కాలేయాన్ని రక్షించడానికి , టాక్సిన్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. శరీరంలోని క్యాలరీల పరిమాణాన్ని తగ్గించడంలో కూడా మునగ మంచిది. మునగ లైంగిక ఉద్దీపనలో కూడా సహాయపడుతుంది. మునగలో ఉండే కామోద్దీపన సమ్మేళనం టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. ఆహారంలో మునగ పువ్వును చేర్చుకోవడం కూడా స్పెర్మ్ కౌంట్ పెంచడంలో సహాయపడుతుంది.



# పచ్చి ఉల్లిపాయల ప్రయోజనాలు

మన వంటింట్లో దొరికే కూరగాయలలో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల లాభాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఉల్లిపాయను తరచుగా తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు. అందుకే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని అంటూ ఉంటారు. అయితే కొందరు పచ్చి ఉల్లిపాయలు తింటే మరి కొందరు కూరల్లో తినడానికి ఇష్టపడుతూ ఉంటారు. మనలో చాలామంది పచ్చి ఉల్లిపాయ తినడానికి అసలు ఇష్టపడరు. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయట. మరి పచ్చి ఉల్లిపాయ తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి ఉల్లిపాయల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, విటమిన్ బీ6, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే పచ్చి ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. అలాగే ఎన్నో రోగాల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలలో యాంటి క్యాన్సర్ లక్షణాలు కూడా ఉంటాయి. అంటే వీటిని మోతాదులో తింటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే పచ్చి ఉల్లిపాయ డయాబెటిక్ పేషెంట్లకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. ఎలా అంటే మధుమేహులు పచ్చి ఉల్లిపాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలను తింటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నార్మల్ గా ఉంటాయట. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ నార్మల్ గా ఉంటే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అంటే వీటిని తినడం వల్ల మంట, నొప్పి నుంచి ఉపశమనం కలుగుతాయట. ముఖ్యంగా చలికాలంలో కీళ్లనొప్పుల నొప్పుల నుంచి బయటపడాలంటే పచ్చి ఉల్లిపాయలను మోతాదులో తినడం చాలా మంచిదని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు కూడా తలెత్తవట.



# పళ్ళుతోమకుంటే ఏమవుతుంది..?

చాలా మంది తమ నోటిని దేవుని ఇల్లుగా భావిస్తారు. దానిలోని దంతాలు , ఆ ఒక్క నాలుక అన్ని విధాలుగా నీతిగా , శుభ్రంగా ఉంచబడతాయి. అక్కడ స్వేచ్ఛకు అనుమతి లేదు. అయితే కొన్ని ఉన్నాయి. వారి పొడవాటి నాలుకలను వదులుకోండి. దాంతో వారు గందరగోళానికి గురవుతారు. మరికొందరు పళ్లు తోముకోవడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి పనుల జోలికి వెళ్లరు.కానీ ఆ ప్రాతిపదికన, బ్రషింగ్‌ను ఒకటి లేదా రెండు రోజులు దాటవేయడం పెద్ద విషయంగా అనిపించదు. అయినప్పటికీ, మీ దంత పరిశుభ్రతను చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేయడం వలన మీ శరీరం యొక్క మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నోరు మిలియన్ల బ్యాక్టీరియాలకు నిలయం. , మీరు మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేయకపోతే, బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. ఇది నోటి దుర్వాసన లేదా తడిసిన దంతాల కంటే అనేక సమస్యలకు దారితీస్తుంది. బ్రష్ చేయని మొదటి కొన్ని రోజుల్లో నోటిలో తక్షణ మార్పులు సంభవిస్తాయి మీరు బ్రష్ చేయడం ఆపివేసినప్పుడు గుర్తించదగిన మొదటి మార్పు దంతాల మీద మృదువైన ఫలకం ఏర్పడటం. ఈ ఫలకం బ్యాక్టీరియాతో నిండిపోయి చిగుళ్లను చికాకుపెడుతుంది. ఇది మంటను కలిగిస్తుంది , ఈ ఎర్రబడిన చిగుళ్ళను తాకినప్పుడు లేదా సున్నితంగా బ్రష్ చేసినప్పుడు సులభంగా రక్తస్రావం అవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డెంటల్ ప్లేక్ డెంటిన్‌లో డీకాల్సిఫికేషన్‌ను ప్రారంభించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఈ వైవిధ్యం ఫలకం మీ దంతాలను నాశనం చేసే ముందు ఎనామెల్ కింద రక్షిత పొరపై 48 గంటలలోపు సంభవిస్తుంది.



# జీరో ఆయిల్ కుకింగ్

ఎప్పుడైనా నూనె రుచి చూశారా? కచ్చితంగా నచ్చదు. కానీ నూనె వల్లే వంట రుచికరంగా ఉంటుందని నమ్ముతాం. అయితే ఆయిల్, నెయ్యి, వెన్నెకు సంబంధించిన ఒక్క చుక్క లేకుండా కూడా టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చని చెప్తున్నారు నిపుణులు.రుచిని త్యాగం చేయకుండా రుచికరమైన భోజనం వండొచ్చని వాగ్దానం చేస్తున్నారు. ప్రస్తుతం జీరో ఆయిల్ కుకింగ్ ట్రెండ్ అవుతుండగా.. ఈ విప్లవాత్మక విధానం, ఉపయోగాల గురించి తెలుసుకుందాం. జీరో ఆయిల్ కుకింగ్ అనేది ఎటువంటి నూనెలు లేదా కొవ్వులను ఉపయోగించకుండా ఆహారాన్ని తయారు చేయడాన్ని సూచిస్తుంది. ఈ వంట పద్ధతి స్టీమింగ్, బాయిల్ చేయడం, గ్రిల్లింగ్, రోస్ట్ చేయడం లేదా ఆహారాన్ని అంటుకోకుండా నిరోధించడానికి నాన్-స్టిక్ కుక్‌వేర్‌లను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడి ఉంటుంది. సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నిమ్మకాయ, ఇతర సహజ రుచులను టేస్ట్ మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తద్వారా నూనె అవసరం లేకుండా ఆహారాన్ని పోషకమైనదిగా, రుచిగా మారుస్తుంది. గుండె ఆరోగ్యం : నూనెను తగ్గించడం, ముఖ్యంగా అనారోగ్యకరమైన కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని నివారిస్తుంది. నూనెలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు చాలా అనారోగ్యకరమైనవి. కాబట్టి నూనెను వాడకుండా ఉండటం ద్వారా.. ఈ సంతృప్త కొవ్వులను కూడా వదిలించుకోవచ్చు. వెయిట్ మేనేజ్మెంట్ : నూనెలో కేలరీలు ఎక్కువగా ఉన్నందునా.. మీ ఆహారం నుంచి దానిని తొలగించడం మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కిలోల బరువు తగ్గడానికి, వెయిట్ మేనేజ్మెంట్ కు సహాయపడుతుంది. నూనెలో కొవ్వు ఉంటుంది. అధిక కొవ్వు అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి జీరో ఆయిల్ కుకింగ్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగు :భారీ, జిడ్డుగల ఆహారాలను జీర్ణం చేయడం కష్టం. అజీర్ణం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. నూనె లేకుండా వంట చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నూనె లేకుండా, నూనె రహిత వంటకాలు చేసేందుకు కూరగాయలు, ధాన్యాలపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన ఎక్కువ ఫైబర్ తీసుకునేందుకు కారణమవుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభమవుతుంది.



జై భీమ్ POWER OF PEOPLE

# బాలీవుడ్‌ను వణికిస్తున్న గ్యాంగ్‌స్టర్లు..

**గుల్షన్ కుమార్ నుంచి టైగర్ ష్రాఫ్ వరకు దాడుల పరంపర**

**టైగర్ ష్రాఫ్ కారుపై కాల్పులతో బాలీవుడ్‌లో భయాందోళనలు**

**లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పనేనంటూ హెచ్చరికల కలకలం**

**సల్మాన్ ఖాన్‌తో పనిచేసే వారిని లక్ష్యంగా చేసుకుంటామని వార్నింగ్**

**గతంలో పలువురు సెలబ్రిటీలపై దాడుల వెనుక ఇదే గ్యాంగ్ హస్తం**

**సిద్ధూ మూసేవాలా హత్య నుంచి బాబా సిద్ధిఖీ హత్య వరకు సంబంధాలు**



బాలీవుడ్‌ను గ్యాంగ్‌స్టర్ల భయం మరోసారి పట్టి పీడిస్తోంది. ప్రముఖ నటుడు టైగర్ ష్రాఫ్ కారుపై జరిగిన కాల్పుల ఘటనతో ముంబై సినీ పరిశ్రమలో తీవ్ర కలకలం రేగింది. నిన్న రాత్రి జుహూ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో టైగర్ ష్రాఫ్ స్వల్ప గాయాలతో బయటపడగా, ఆయన డ్రైవర్ మరియు మరో వ్యక్తి కూడా గాయపడ్డారు. ఈ దాడికి తామే బాధ్యులమంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపు సందేశం రావడం ఆందోళనను మరింత పెంచింది. ఈ దాడి తర్వాత, సల్మాన్ ఖాన్‌తో కలిసి పనిచేసే వారు తదుపరి లక్ష్యం అవుతారని బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరించినట్లు సమాచారం. ఈ ఘటనతో బాలీవుడ్ ప్రముఖులు, గ్యాంగ్‌స్టర్ల మధ్య ఉన్న పాత గొడవలు మళ్ళీ తెరపైకి వచ్చాయి. 1998 నాటి కృష్ణ జింకల వేట కేసులో సల్మాన్ ఖాన్ ప్రమేయం ఉన్నప్పటి నుంచి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఆయనను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతోంది. సల్మాన్‌తో సన్నిహితంగా ఉండే వారిని కూడా వదిలిపెట్టబోమని పలుమార్లు హెచ్చరికలు జారీ చేసింది.

**గత కొన్నేళ్లుగా సినీ ప్రముఖులే లక్ష్యంగా దాడులు**

బాలీవుడ్‌పై ఇలాంటి దాడులు జరగడం కొత్తేమీ కాదు. గత కొన్నేళ్లుగా ఒక పద్ధతి ప్రకారం సినీ ప్రముఖులే లక్ష్యంగా ఈ దాడులు కొనసాగుతున్నాయి. 1997లో టీ-సిరీస్ వ్యవస్థాపకుడు గుల్షన్ కుమార్ దారుణ హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ తర్వాత 2000 సంవత్సరంలో నటుడు, దర్శకుడు రాకేష్ రోషన్‌పై కాల్పులు జరిగాయి. ఇటీవలి కాలంలో ఈ దాడుల వెనుక బిష్ణోయ్ గ్యాంగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. 2022లో పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య కేసులో ఈ గ్యాంగ్ హస్తం ఉన్నట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయి. కేవలం భారత్‌లోనే కాకుండా కెనడాలో సైతం ఈ గ్యాంగ్ కార్యకలాపాలు విస్తరించాయి. పంజాబీ గాయకులు గిప్పీ గ్రేవాల్, ఏపీ ధిల్లాన్‌లపై దాడులు, కమెడియన్ కపిల్ శర్మకు చెందిన కేఫ్‌పై దాడి వంటి ఘటనలు వీరి అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను స్పష్టం చేస్తున్నాయి. ఇటీవలే దర్శకుడు రోహిత్ శెట్టి నివాసం వెలుపల కాల్పులు, నటులు రణ్‌వీర్ సింగ్, ఆయుష్ శర్మలకు బెదిరింపులు రావడం వంటి ఘటనల వెనుక కూడా ఇదే గ్యాంగ్ ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఏడాది మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్య కేసులోనూ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రమేయంపై దర్యాప్తు జరుగుతోంది. టైగర్ ష్రాఫ్‌పై జరిగిన తాజా దాడితో బాలీవుడ్‌లో భద్రతాపరమైన ఆందోళనలు మళ్లీ తీవ్రస్థాయికి చేరాయి. ఈ వరుస కేసులపై ముంబై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు ముమ్మరం చేశారు.

## అభిషేక్‌తో పెళ్లికి ముందు.. తనకు కాబోయే వాడు ఎలా ఉండాలో చెప్పిన ఐష్

**తనకు కాబోయే భాగస్వామిలో ఉండాల్సిన లక్షణాలపై ఐశ్వర్య రాయ్ పాత ఇంటర్వ్యూ**

**సెన్సిటివ్‌గా, మంచి సెన్సాఫ్ హ్యూమర్‌తో ఉండాలని వెల్లడి**

**వ్యక్తులను ఉన్నది ఉన్నట్లుగా అర్థం చేసుకునే మనసు ఉండాలన్న ఐష్**

**అన్నింటికంటే ముఖ్యంగా అనుకూలత (కంపాటిబిలిటీ) అవసరమని స్పష్టత**



బాలీవుడ్ అగ్రనటి ఐశ్వర్య రాయ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్‌ను వివాహం చేసుకోకముందు ఓ ఇంటర్వ్యూలో తనకు కాబోయే జీవిత భాగస్వామిలో ఉండాల్సిన లక్షణాల గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించింది. సీనియర్ నటి ఫరీదా జలాల్‌తో అప్పట్లో జరిగిన ఈ సంభాషణ తాలూకు వివరాలు తాజాగా మరోసారి వెలుగులోకి వచ్చాయి. ఈ ఇంటర్వ్యూలో ఐశ్వర్య తన మనసులోని మాటలను పంచుకుంది. తనకు కాబోయే వ్యక్తి సున్నిత మనస్కుడై ఉండటంతో పాటు, మంచి హాస్య చతురతను కలిగి ఉండాలని ఐశ్వర్య పేర్కొంది. తనను తాను చూసి నవ్వుకోగల చమత్కారం ఉండాలని ఆమె అభిప్రాయపడింది. "అతను ఇతరులను గౌరవిస్తూనే, తనను తాను గౌరవించుకోవాలి. ఎలాంటి సంక్లిష్టతలు లేని, ఇతరులను తప్పుగా అంచనా వేయని (జడ్జిమెంట్ చేయని) వ్యక్తి అయి ఉండాలి. మనుషులను ఉన్నది ఉన్నట్లుగా అర్థం చేసుకోగలగాలి" అని ఆమె వివరించింది. అన్నింటికంటే ముఖ్యంగా, ఏ బంధమైనా చిరకాలం నిలవడానికి 'అనుకూలత' (కంపాటిబిలిటీ) ఎంతో కీలకమని ఐశ్వర్య అభిప్రాయపడింది. "రోజు చివరలో మనకు ముఖ్యమైనది అనుకూలత మాత్రమే. బహుశా ఇద్దరు వ్యక్తులను కలిపి ఉంచే సన్నని దారం అదే కావచ్చు" అని ఆమె వ్యాఖ్యానించింది. ఐశ్వర్య రాయ్, అభిషేక్ బచ్చన్ 2007 ఏప్రిల్ 20న వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ దంపతులకు 2011లో ఆరాధ్య జన్మించింది. వీరిద్దరూ కలిసి 'గురు', 'రావణ్', 'ధూమ్ 2', 'సర్కార్ రాజ్' వంటి పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మెప్పించారు.

## 'జైలర్-2' చూసిన మోహన్ బాబు.. కోడలిని 'రెండో కుమార్తె' అంటూ పోస్ట్

టాలీవుడ్ సీనియర్ నటుడు, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ మధ్య ఉన్న స్నేహబంధం గురించి సినీ పరిశ్రమలో అందరికీ తెలిసిందే. దశాబ్దాలుగా వారిద్దరూ మంచి మిత్రులుగా కొనసాగుతున్నారు. తాజాగా, తన ప్రాణ స్నేహితుడు నటించిన 'జైలర్-2' చిత్రాన్ని మోహన్ బాబు థియేటర్‌లో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన పెట్టిన ఒక సోషల్ మీడియా పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తన పెద్ద కోడలు విరానికా మంచుతో కలిసి 'జైలర్-2' సినిమా చూసినట్లు మోహన్ బాబు స్వయంగా వెల్లడించారు. థియేటర్‌లో తాము కూర్చుని ఉన్న ఫొటోను పంచుకుంటూ, "నా రెండో కుమార్తె విరానికాతో కలిసి 'జైలర్-2' చూస్తున్నాను" అని క్యాప్షన్ జోడించారు. కోడలిని సొంత కూతురిలా భావిస్తూ ఆయన పెట్టిన ఈ పోస్ట్ నెటిజన్ల మనసులను గెలుచుకుంది. కుటుంబ బంధాలకు, ముఖ్యంగా మామ-కోడళ్ల అనుబంధానికి ఇది అద్దం పడుతోందంటూ పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక రజనీకాంత్ కథానాయకుడిగా, నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'జైలర్-2' చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా, అసాధారణ వసూళ్లతో దూసుకుపోతోంది. కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 400 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించి సరికొత్త రికార్డులు నెలకొల్పింది. అనిరుధ్ రవిచందర్ అందించిన సంగీతం, నేపథ్య సంగీతం సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి.



## సూపర్‌స్టార్‌పై అభిమానం.. 'జైలర్ 2' కోసం థియేటర్ మొత్తం బుక్ చేసిన సంజూ శాంసన్



టీమిండియా వికెట్ కీపర్-బ్యాటర్ సంజూ శాంసన్, సూపర్‌స్టార్ రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నాడు. రజనీకాంత్ నటించిన తాజా చిత్రం 'జైలర్ 2'ను చూసేందుకు సంజూ ఏకంగా ఒక థియేటర్‌నే పూర్తిగా బుక్ చేశాడు. తన భార్య, స్నేహితులతో కలిసి ఈ సినిమాను వీక్షించి సందడి చేశాడు. ఈ సందర్భంగా సంజూ శాంసన్ మాట్లాడుతూ.. తాను ఎప్పటినుంచో రజనీకాంత్‌కు పెద్ద అభిమానినని తెలిపాడు. "ఢిల్లీలో ఒక కార్యక్రమం ఉండటం వల్ల సినిమా విడుదల రోజున చూడలేకపోయాను. అందుకే ఇప్పుడు నా స్నేహితులను, భార్యను ఆహ్వానించాను. రజనీ సర్‌ను బిగ్ స్క్రీన్‌పై చూడటం చాలా ఉత్సాహంగా ఉంది" అని అన్నాడు. ఈ ప్రత్యేక ప్రదర్శనకు భారత జట్టులోని తమిళం మాట్లాడే సహాయక సిబ్బంది కూడా హాజరైనట్లు సంజూ శాంసన్ పేర్కొన్నాడు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'జైలర్ 2' ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు వచ్చి, పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. భారీ వసూళ్లతో రికార్డులు కొల్లగొడుతోంది. ప్రస్తుతం సంజూ శాంసన్ తన అభిమాన నటుడి సినిమా కోసం థియేటర్ బుక్ చేయడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

## 'మాస్టర్ చెఫ్' హోస్ట్‌గా సమంత.. ఇది నాకు చాలా స్పెషల్ అంటున్న నటి

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సరికొత్త అవతారమెత్తింది. 'సెలబ్రిటీ మాస్టర్ చెఫ్ తమిళం' అనే వంటల రియాలిటీ షోకు ఆమె వ్యాఖ్యాతగా (హోస్ట్‌గా) వ్యవహరిస్తుంది. ఈ కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ షోతో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని ఆమె గుర్తుచేసుకుంది. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ.. "ఇది నాకు చాలా ప్రత్యేకమైన క్షణం. చిన్నప్పుడు మా ఇంట్లో 'మాస్టర్ చెఫ్' ఒక ఫ్యామిలీ ఈవెంట్ లాంటిది. నేను, మా అమ్మ కలిసి ఈ షో చూసేవాళ్లం. అది మా బంధాన్ని మరింత బలపరిచింది. ఎన్నో ఏళ్ల తర్వాత అదే షోకు నేను సెలబ్రిటీ హోస్ట్‌గా వస్తానని కలలో కూడా ఊహించలేదు. ఇది నిజంగా చాలా స్పెషల్" అని భావోద్వేగంగా పేర్కొంది. కుటుంబమంతా కలిసి వీక్షించేలాంటి ఒక మంచి టీవీ షోలో భాగం కావాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నానని, 'మాస్టర్ చెఫ్' అందుకు సరైన వేదిక అని సమంత అభిప్రాయపడింది. ఆహారం మనుషులను దగ్గర చేయడమే కాకుండా, మధుర జ్ఞాపకాలను పంచుతుందని ఆమె పేర్కొంది. ఈ షోకు చెఫ్ వెంకటేష్ భట్, చెఫ్ శశి చెలియా, చెఫ్ శ్రీయ అద్కా న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. సోమవారం రాత్రి 8 గంటల నుంచి సోనీ విజ ఛానెల్‌తో పాటు సోనీ లివ్ ఓటీటీలో ఈ కార్యక్రమం ప్రసారం కానుంది.



HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM